సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం | 10 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 162

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శు. విదియ ఉ.5.49, తదియ తె.4.46, రోహిణి మ.12.35 వర్జ్యం 6.25 వరకు
సా. వ. 6.16 నుంచి 7.51 వరకు, రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.05 నుంచి 8.56 వరకు తిరిగి మ.12.21 నుంచి 1.12 వరకు



6 లో

## చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం

నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న నటుడు మెగాస్టార్ చిరంజీవి. సినీ పరిశ్రమకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే.

- రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న మెగాస్టార్

భారీ నష్టాల్లో సూచీలు

## 6 లక్షల కోట్లు ఆవిరి



5 లో

## కులగణన చేస్తాం

- పేదల లిస్ట్ తీసి ఒక్కో మహిళ ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తాం
- కులాల లెక్కలు తీస్తే ఎవరు ఎంతమందో తేలుతుంది
- దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తాం
- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి
- నర్సాపూర్ జన జాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



6 లో



# తెలంగాణలో 10 సీట్లు మావే

- దేశ అభివృద్ధికి కుటుంబ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు
- కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు..కానీ మోడీ చెప్పింది చేస్తారు
- తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది
- మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచాం
- మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తాం
- యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

6 లో



2024 ఎన్నికలు రాహుల్ గాంధీకి, ప్రధాని మోదీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రి యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో ప్రసంగించిన క్రమంలో ఈ మేరకు పేర్కొన్నారు. అంతేకాదు ఇవి కుటుంబ అభివృద్ధి, దేశ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది. కానీ ఈసారి 10 సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచామని, మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.



3 లో

లండన్ పర్యటనపై

### జగన్‌కు సీబీఐ షాక్

మోడీతో పోరాటం

### రాహుల్ వల్ల కాదు



- హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని యత్నం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి



6 లో

- ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్లను ఆ దేవుడు కూడా క్షమించడు
- రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ ఎన్నికల సమయంలోనే బీజేపీకి గుర్తుకు వస్తాయి
- మోడీ పదేళ్ల పాలనలో ఇచ్చింది గాడిద గుడ్డు
- నర్సాపూర్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి

'దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్లలాగా (మీరు)... రాముడినో, హనుమంతుడినో వాడుకుంటున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడని చెప్పి బీజేపీవాళ్లకు చెబుతున్నా' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాల పండుగలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు.

## 13న ప్రజలు వైసీపీని ఫ్యాన్‌కి ఉరి వెయ్యాలి

- బొత్సతో మోడీని తిట్టిస్తున్న జగన్‌కి నేరుగా విమర్శించే దమ్ము ఉందా?
- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స జగన్‌కి తాకట్టు పెట్టారు
- జగన్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం
- పట్టాదారు పాసు పుస్తకాలపై ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర
- కూటమి అధికారంలోకి రాగానే హోంగార్డుల జీతాలు పెంచుతా
- టీడీపీకి కంచుకోట.. ఉత్తరాంధ్రపై టీడీపీకి ప్రత్యేక ప్రేమ ఉంది
- చీపురుపల్లికి పరిశ్రమలు తెస్తా... తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి మీ పొలాలకు నీళ్లిస్తా
- చీపురుపల్లి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

వైసీపీ అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరి వెయ్యాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నాడు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తాం, పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు బొత్స ఏం చేశారు?విశాఖను సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్లకు బొత్స ఊడిగం చేశారు.




3 లో

అంతే ఇంతే!




ఓట్లడిగితే బంగారం ఇవ్వమని అంటారేమో





# సంక్షేమ పథకాల నిధుల విడుదలపై హైకోర్టు తీర్పు రిజర్వ్

అమరావతి : సంక్షేమ పథకాలకు నిధుల విడుదలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఫ్పుడో జనవరిలో బటన్ నొక్కిన పథకాలకు ఇప్పుడు నిధులు విడుదలపై ఈసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పోలింగ్కు రెండు రోజుల ముందు నిధుల విడుదలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో లంచ్మోషన్ పిటిషన్లు దాఖలు చేసింది. గురువారం హైకోర్టులో విచారణ జరుగగా.. ఎన్నికల కమిషన్ ప్రభుత్వం తరవున వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. అంతకముందు ఎన్నికల కమిషన్ లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానాలు ఇచ్చి, మళ్లీ విజ్ఞప్తి చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. దీంతో ప్రభుత్వ విజ్ఞప్తిపై స్పందించిన ఈసీ ఈరోజు కోర్టు ముందు సమాధానం ఇచ్చింది. జనవరి నుంచి మార్చి 16 వరకు వివిధ పథకాలకు బటన్ నొక్కి, అప్పుడు నిధులు విడుదల చేయకుండా ఎన్నికలకు రెండు రోజుల ముందు నిధులు ఎలా విడుదల చేస్తారని ఈసీ ప్రశ్నించింది. సైలెంట్ పీరియడ్లో నిధులు విడుదల చేసేందుకు వీలు లేదని ఈసీ స్పష్టం చేసింది. దీని వల్ల లెవల్ ప్లెయింగ్ ఫీల్డ్ దెబ్బ తింటుందని పేర్కొంది. తాము ఆన్ గోయింగ్ స్కీమ్స్కు మాత్రమే నిధులు విడుదల చేస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. నాలుగు రోజుల్లో పోయిందే ముందని ఈనెల14వ తేదీన విడుదల చేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ తరవున న్యాయవాది చెప్పారు. గతంలో తాము జూన్ 6 వరకు నిధులు విడుదల చేసేందుకు వీలు లేదని చెప్పినా, తాజాగా మాత్రం పోలింగ్ పూర్తన తర్వాత విడుదల చేసుకోవచ్చని చెబుతున్నామని ఈసీ న్యాయవాది పేర్కొన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.



## జగన్ కాదు
# జనం రక్తం పీల్చే జలగ

● ఆడబిడ్డకు అన్నగా ఉంటా.. రక్షణగా నిలుస్తా ● గిరిజన హక్కులను కాల రాసిన సైకో జగన్ ● 40 రోజుల్లో మనమే వస్తాం బంగారు భవిత నిర్మిస్తాం ● కురుపాం ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

(మన్యం జిల్లా ప్రతినిధి–మేజర్ న్యూస్) : పార్వతీపురం మే 9, మేజర్ న్యూస్... రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాక్షస పాలనకు స్వస్తి చెప్పి రామరాజ్య స్థాపనకు కూటమి సైన్యం సిద్ధం కావాలని ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దోచుకుతున్నారని పదేళ్ల వెనకబడుతనానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నెట్టిందని నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మరోసారి ఆ పొరపాటు జరగకూడదని జగన్మోహన్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్దు తమ్ముళ్లు అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించండి అంటూ పిలువునిచ్చారు. ప్రజాగళం పేరిట గురువారం మధ్యాహ్నం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ఉదయం నుండే నియోజకవర్గ నలుమూలల నుండి అభిమానులు వేలాది వేలుగా తరలిరాగా సభాస్థలి పసువు మయం అయింది. నిర్వాహకులు ఏర్పాటుచేసిన తప్పిడికులు కోలాటాలు సభకు వచ్చిన జన సమూహానికి మంత్రముగ్ధుల్ని చేశారు. సభ వేదికకు ప్రకటించిన దాని కంటే దాదావు గంటన్నర సేవు అధినేత ఆలస్యంగా వచ్చినప్పటికీ ఎక్కడ క్యాడర్ శ్రేణులు ప్రజలు విసుకు చెందకుండా చల్లా చదురు కాకుండా ఓపికతో ఎదురు చూడటం కనిపించింది. సబికలను ఉద్దేశించి విపక్ష నేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కాదు జనం రక్తం పీల్చే జలగ అంటూ ఎద్దేవా చేశారు. అక్కలు తమ్ముళ్లు భయపడకండి అన్నగా ఉంటా.. రక్షణ కల్పిస్తా నన్ను నమ్మండి కూటమి పార్టీ అభ్యర్థులను మద్దతు తెలపండి అంటూ పిలువునివ్వడంతో పెద్ద ఎత్తున అర్షధ్వనాలతో కేరింతలు ఆయనకు పలకరించడం కనిపించింది. జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి మాస పూరిత హామీలను ఇచ్చి నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు అంటూ గొప్పలు చెప్పుకునే జగన్ ఆయా వర్గాలను నట్టేట ముంచారని మోసం చేశారని వారికి కేటాయించిన ఉప ప్రణాళిక నిధులు పక్కతోవ పట్టించి అన్యాయం చేశారని ఆరోపించారు. గిరిజన హక్కులను కాలరాసిన కాలకేయుడని అన్నారు. మన ప్రభుత్వంలో ఇచ్చిన ట్రైకా రుణాలు సబ్సిడీ లోన్లు ఎత్తేసారని గుర్తు చేశారు. విద్యారంగం సర్వనాశనం.. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలను మూసివేసారని ఏకలవ్యలో నిర్వీర్యం చేశారని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు మూలక చేరాయని మొత్తంగా విద్యారంగం సర్వనాశనం అయిందని ఆరోపించారు. రోడ్ల పరిస్థితి తెలియంది కాదు... గత ఐదేళ్లలో రోడ్లు వేయటమే కాదు కనీసం మరమ్మత్తులు చేసిన దాఖలాలు కూడా జగన్ ప్రభుత్వంలో లేవని మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం లేక అనారోగ్యం పాలైతే డోలి కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు ప్రాణాలు పోయే పరిస్థితి సంభవించిన సందర్భాలు లేకపోలేదని బాధపడ్డారు.

**జీవో నెంబర్ 3 వునరుద్ధరిస్తాం:** జగన్ ప్రభుత్వం రద్దు చేసిన జీవో నెంబర్ మూడును వునరుద్ధరించి స్థానికంగా గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తామని అన్ని రంగాలలో గిరిజనులకు దక్కాల్సిన హక్కులను అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. **కూటమి మేనిఫెస్టో సూపర్:** జగన్ కు భవిష్యత్తు లేదని అంతా అంధకారమేనని కూటమి మేనిఫెస్టో సూపర్ అంటూ కితాబిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు మోడీ గ్యారెంటీ ద్వారా డబల్ ఇంజన్ సర్కార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలోకి రావడం తద్యమని ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయడానికి రాష్ట్రంలో సంపద సృాఎష్టించడం ద్వారా సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకువచ్చి అప్పుల ఊబి నుండి బయట పడతామని భరోసా పలికారు. 50 సంవత్సరాలు దాటిన బీసీ ఎస్టీ, ఎస్టీలకు నెలకు 3000 రూపాయలు పింఛన్ పథకాన్ని తప్పక అమలు చేస్తామని అత్యధిక సంఖ్యగా కుటుంబాలు లబ్ధి పొందే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు స్పష్టం చేశారు. **జగన్ బటన్ నొక్కి ఎంత బొక్కేశారు :** జగన్మోహన్ రెడ్డి మాటకు ముందు మాటకు వెనుక బటన్ నొక్కుడు పదాన్ని వాడుతారని బటన్ నొక్కుతూ దాని వెనుక ఎంత బొక్కేసారని ఎద్దేవా చేశారు. చేసింది ఇసుమంతా చెప్పింది కొండంత మాదిరి 100 ఇచ్చి 1000 లాక్కున్న చందంగా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని అన్ని పెరుగుదల కరెంటు చార్జీల పెరుగుదల చెత్త పన్నులు ఇలా అన్నింటి పేద కుటుంబాలకు వాతలు పెట్టారని అన్నారు. మా భూములపై జగన్ నీ ఫోటోలు ఏంటి..?.. మా తాత తండ్రుల హక్కు భూములపై ఫ్యాషన్ గా నీ ఫోటోలు ఏంటంటే చంద్రబాబు ఎద్దేవా చేశారు. ప్రజల కష్టార్జితాన్ని హక్కులను జగన్మోహన్ రెడ్డి అండ్ కో పథకం ప్రకారం దోచుకునేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలంతా గ్రహించి వారి కుట్రలను ఓటు ద్వారా దిప్పు కొట్టాలని నిబ్బరంగా ఉండండి రాబోయే రోజుల్లో ప్రజల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తద్యమని పాసుపుస్తకాలు తగలబెడతామని కొత్త పుస్తకాలు పూర్తి యజమాని హక్కులతో అందజేస్తామని హామీ ఇచ్చారు.

ఇకపోతే కురుపాం నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను సైకిల్, కలువ పువ్వు గుర్తులపై వేసి అత్యధిక మెజార్టీతో తోయక జగదీశ్వరి, కొత్తపల్లి గీతలను గెలిపించాలని అధికారంలోకి వచ్చిన యాడాదిలోగా నియోజకవర్గంలో సమస్యలు అన్నిటికి పరిష్కార మార్గం చూపించే బాధ్యత తనదేనంటూ భరోసా పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ కిడారి శ్రావణ్ కుమార్, కోలా రంజిత్ కుమార్, పార్వతీపురం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర తో పాటు మన్యం జిల్లా పరిధిలోని బిజెపి టిడిపి టిడిపి జనసేన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యగా శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం
# రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి

● అరాచక సర్కారును సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోండి
● కురగల్లు రచ్చబండ సభలో నారా భువనేశ్వరి పిలుపు



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ఎవరూ భయపడుతూ బతకకూడదు, గత అయిదేళ్లుగా వేధించిన వైసిపి రాక్షసప్రభుత్వానికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని నారా భువనేశ్వరి ప్రజలకు పిలువునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో తనయుడు లోకేష్ తో కలసి రచ్చబండ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడును 53రోజులు జైలులో పెట్టినవుడు మహిళలంతా నాకు అండగా నిలిచారు. వారి స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. గత అయిదేళ్లుగా అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో అవస్థలు పెట్టింది, స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు ఓటుతోనే వస్తాయి, అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి. గత అయిదేళ్లుగా ఎంతోమంది కార్యకర్తలు తమ జీవితాన్ని త్యాగం చేశారు, ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడారు, కొందరు నాయకులు వెళ్లిపోయినా కేడర్ వెన్నంటి మమ్మల్ని ముందుకు నడిపించారు, వారి కష్టాన్ని మర్చిపోం, వారందరినీ కన్నబిడ్డల్లా చూసుకునే బాధ్యత నాది. ముఖ్యమంత్రి అంటే కేవలం బటన్ నొక్కడమే కాదు, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలి. రాష్ట్రవిభజన తర్వాత ప్రజలు కష్టాల్లో ఉన్నవుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు. ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి తండ్రిలా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు కావాలి. మీ ఓటుతోనే రాష్ట్రాభివృాఎద్ధి సాధ్యం, రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేష్ ను స్థానిక ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనేశ్వరి కోరారు.

## కుప్పంతో పోటీపడి
# మంగళగిరిని అభివృద్ధి చేస్తా

● నా మెజారిటీ తగ్గించేందుకు 300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు ● అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారంభిస్తాం ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆశీస్సులతో తాను మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక కుప్పం నియోజకవర్గంతో పోటీపడి మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ చెప్పారు. గత పదిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభల్లో పాల్గొంటూ నియోజకవర్గానికి దూరంగా ఉన్న లోకేష్... గురువారం తల్లి భువనేశ్వరితో కలిసి కురగల్లు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పుడు కుప్పం, హిందూపూర్, మంగళగిరి నియోజకవర్గాల నడుమ పోటీనడుస్తోంది. ఎక్కువ మెజారిటీ ఎక్కడ వస్తుందనే విషయంలోనే మా మధ్య ప్రధాన పోటీ నెలకొందని లోకేష్ చమత్కరించారు. ఇక్కడ చేపట్టిన 29 అభివృాఎద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కుప్పంలో కూడా అమలుచేయాలని అమ్మ కోరుతున్నారు. అయిదేళ్లుగా సొంత కుటుంబసభ్యుడిలా నియోజకవర్గ ప్రజలకు వెన్నంటి నిలచి సేవలందించాను. పాతికేళ్లు అధికారం అనుభవించిన మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృాఎష్ణారెడ్డి నేను చేసిన సేవా కార్యక్రమాల్లో 10శాతమైనా చేశారా? కురగల్లు ప్రజలు ఆర్కేకు మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజల ఇళ్లపైకి పొక్లయినర్లు పంపాడు, ఆ సమయంలో నేను కోర్టుకువెళ్లి స్టేతెచ్చి ప్రజలకు అండగా నిలిచాను. ఎమ్మెల్యే ఆర్కే అయిదేళ్లుగా నియోజకవర్గాన్ని గాలికొదిలేశారు.

**మూడుముక్కలాటతో అమరావతి నాశనం :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాటతో అమరావతిని సర్వనాశనం చేశారు. రాష్ట్రం కోసం భూములిచ్చిన రైతులకు కనీసం కౌలు డబ్బు కూడా అందించకుండా ఇబ్బంది పెట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం, మంగళగిరి బిడ్డలకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం. గత ప్రభుత్వ హయాంలో ఆటోనగర్ లో నేను ఏర్పాటుచేసిన పై కేర్ సాఫ్ట్వేర్ కంపెనీలో 580మంది పనిచేస్తున్నారు. నన్ను మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎంత అభివృాఎద్ధి చేస్తానో ఆలోచించండి. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం. కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృాఎద్ధికి కేరాఫ్ గా మారుస్తా.

**ఓటుకు 10వేలు ఇస్తారట... అదంతా మీడబ్బే:**

మంగళగిరిలో నా మెజారిటీ తగ్గించేందుకు జగన్ 300 కోట్ల దోపిడీ సొమ్ము పంపారు, ఓటుకు 10వేలు ఇస్తారట, తీసుకోండి... అదంతా మీ డబ్బే. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసి చార్జీలు, ఇసుక, మద్యం, పెట్రోలు, డీజిల్, ఇంటిపన్ను, చెత్తపన్ను వంటి రకరకాల పేరుతో జగన్ ఒక్కో కుటుంబం నుంచి రెండున్నర లక్షలు కొట్టేశారు. అందులో పదిశాతం దోపిడీ సొమ్ము ఇప్పుడు ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారు. బిడ్డల భవిష్యత్ మీ ఓటుపైనే ఆధారపడి ఉంది. మరోమారు మాయమాటలు నమ్మి మోసపోవద్దు. పనిచేయడానికి, ప్రజలకు సేవ చేయడానికే వచ్చా. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా. మరో 40ఏళ్లు రాజకీయాల్లో ఉండాలని వచ్చా. అయిదేళ్ల తర్వాత మీతో శబాష్ అన్పించుకుంటా, రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

**బిడ్డల భవిష్యత్తుకు లోకేష్ను గెలిపించండి: సుహాసిని**

ఇక్కడి పరిస్థితులు చూశాక అయిదేళ్లుగా ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అర్థమవుతోందని శ్రీమతి నందమూరి సుహాసిని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృాఎద్ధి చేస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక నాశనం చేసింది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. ఇక్కడ చదువుకున్న పిల్లలు ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం యువనేత లోకేష్ ను ఎన్నికల్లో ఆశీర్వదించండి. రాబోయే మూడురోజులే కీలకం, మంగళగిరిలో పసువుజెండా ఎగరాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల భూములు కొట్టేయడానికి వైసిపి పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈసారి తేడా జరిగితే ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్తు ఉండదు. చంద్రబాబు మాదిరే లోకేష్ కూడా విజన్ ఉన్న వ్యక్తి. ఆయనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని సుహాసిని అన్నారు. ఈ సందర్భంగా కురగల్లు రైతులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృాఎష్టికి తెచ్చారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ అందించాలి, దీర్ఘకాలంగా పెండింగ్ లో పెట్టిన కౌలు బకాయిలు ఇప్పించాలి. శ్మశానవాటిక లేక ఇబ్బంది పడుతున్నాం. చనిపోయిన వారికి గౌరవప్రదంగా అంతిమసంస్కారాలు



నిర్వహించలేకపోతున్నాం. స్కూలు భవనం శిథిలావస్థకు చేరుకుంది. దేవాలయంలో విద్యార్థులు చదువుకుంటున్నారు. టిడ్కో ఇళ్లను సకాలంలో అందించకపోవడంతో వడ్డీలకు చక్రవడ్డీలు పెరిగి అధిక భారం పడుతోంది, విముక్తి కల్పించాలి. గ్రామంలో ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన ఇళ్లకు వెళ్లే రోడ్డు మాయమైంది, సరైన రోడ్డులేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో రాజధానిరైతులకు కౌలు బకాయిలు చెల్లిస్తాం. భూసేకరణ చేసి దామాషా ప్రకారం శ్మశానానికి స్థలం కేటాయిస్తాం. గ్రామంలో నూతన స్కూలు భవనాన్ని నిర్మిస్తాం. కబ్జాకు గురైన రోడ్డును తిరిగి ఏర్పాటుచేస్తాం. అధికారులతో మాట్లాడి టిడ్కో లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తాం. ఎసైన్డ్,కొండ పోరంబోకు ప్రాంతాల్లో దశాబ్ధాలుగా నివసిస్తున్న వారికి శాశ్వత పట్టాలిస్తాం.

అండర్ గ్రౌండ్ భూగర్భ డ్రైనేజి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రాబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు. నిడమర్రులో జరిగిన రచ్చబండలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృాఎష్టికి తెచ్చారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని వితంతు పెన్షన్ కట్ చేశారు, కురగల్లు, నిడమర్రు రైతులకు జరీబు రైతులకు మాదిరి ప్యాకేజి ఇవ్వాలి. మంగళగిరికి ఐటి కంపెనీలు తీసుకురావాలి. పసువుల హాస్పటల్ కు డాక్టర్ ను నియమించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాసుపత్రిని 10పడకల ఆసుపత్రిగా అభివృాఎద్ధి చేయాలని విన్నవించారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... కొర్రీలతో నిలిపివేసిన పెన్షన్లను తిరిగి అందజేస్తాం. 3వేల పెన్షన్ ను 4వేలకు పెంచుతాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తాం. మంగళగిరికి ఐటి కంపెనీలు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పశువుల హాస్పటల్, ప్రభుత్వాసుపత్రి విస్తరణ అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఎన్నికల వేళ మంగళగిరిలో
# వైసీపీకి భారీ షాక్!

● లోకేష్ సమక్షంలో టిడిపిలోకి 260 కుటుంబాలు
● ఇసుక, గ్రావెల్లో దోచిన సొమ్ముతో ఓటర్లకు ప్రలోభాలు

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గ అభివృాఎద్ధికి కలిసి రావాలన్న నారా లోకేష్ పిలువుతో వైసీపీ నుంచి 260 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుంటి ప్రతాప్, మునగాల రమేష్, వంగర హనుమంతరావు ఆధ్వర్యంలో 200 చేనేత కుటుంబాలు, మంగళగిరి పట్టణం వకుళాదేవి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, బాపనయ్య నగర్ 28 వ వార్డుకు చెందిన దిడ్ల సత్యానందం ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, మంగళగిరి రూరల్ మండలం నీరుకొండ గ్రామం నుంచి తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో యువనేత లోకేష్ పసువు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో నన్ను ఓడించాలని రూ.300 కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ డబ్బు ఎన్నికలకు ముందు ఖర్చుపెట్టి ఉంటే పేదలకు ఇళ్లు, తాగునీరు అందేవి. ఇసుక, గ్రావెల్ లో దోచుకున్న ప్రజాధనంలో పది శాతం ఖర్చుపెట్టి ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. అదంతా మన డబ్బే. ఎక్కడున్నా నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుంది. ప్రధాని వచ్చినప్పుడు కూడా మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించా. ఎయిమ్స్ నీటి సమస్యను ప్రధాని దృాఎష్టికి తీసుకెళ్లా. దశాబ్దాలుగా ఉన్నవారు సమస్యలు పరిష్కరించలేదు. దొడ్డి దారిలో డబ్బులు సంపాదించి ఓట్లు కొనుగోలు చేసేందుకు నేను రాలేదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉంటా. నీతి, నిజాయతీలతో పనిచేస్తా. 53,500 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని లోకేష్ చెప్పారు.

## ఏపీలో ముగిసిన
# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**రికార్డు స్థాయిలో పోలింగ్..**



అమరావతి... పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఇచ్చే ఆప్షన్. పోలింగ్ నాడు డ్యూటీల్లో ఉంటారు కాబట్టి ముందుగానే వారు ఓటును వేసే అవకాశం ఉంటుంది. అయితే ఈ సారి ఏపీలో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్నారు. అందుకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగింది. ఎంతలా అంటే గతేడాదితో పోలిస్తే డబుల్ అయిందని తెలుస్తోంది. అంటే ఆ రేంజ్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగడం ఎవరికీ ప్లస్.. ఎవరికీ మైనస్ అనే చర్చ మొదలైంది. రికార్డు స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరగడం అంటే.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుత జగన్ సర్కార్కు వ్యతిరేకంగా ఉన్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే అధికార వైసీపీ మాత్రం సచివాలయ ఉద్యోగులు తమ వెంటే ఉంటారని భావిస్తున్నారు. ఎందుకంటే ఆ పోస్టు క్రియేట్ చేసి ఉద్యోగాలు కల్పించింది తామే అనే ధీమాలో వైసీపీ ఉంది. పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియలో ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు. తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఉద్యోగులు పోలింగ్ కేంద్రాల చుట్టూ ఎండలో తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. విసుగు చెందిన ఓటర్లు, ఓటుహక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. అటు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించలేదని ఉద్యోగులు మండిపడ్డారు. చాలామందికి ఓట్లు లేవని చెప్పడంతో ఉద్యోగులు నిరాశగా వెనుదిరిగారు. తాము పనిచేసే చోటే పోస్టల్ బ్యాలట్ ఓటు ఉంటుందని కొంతమంది, తమ నివాసం ఉన్నచోట పోస్టల్ బ్యాలెట్ ఇస్తారని మరికొంతమంది అధికారులు చెప్పడంతో ఉద్యోగులు గందరగోళానికి గురయ్యారు. చాలాదూరం నుంచి వచ్చిన ఉద్యోగులు ఎండలో తిరిగివెళ్లలేక ఇబ్బందిపడ్డారు. ఎక్కడికి వెళ్లాలో తెలియక సతమతమయ్యారు. ఇక ఇవాళ భద్రతా విధుల్లో ఉన్న ఉద్యోగులకు మాత్రం ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2019లో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలిద్దాం. అప్పుడు 77 శాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. అందులో వైసీపీకి లక్షా 34వేల ఓట్లు, 80 వేల ఓట్లు టీడీపీకి, 11వేల ఓట్లు జనసేనకు, 4వేల ఓట్లు బీజేపీకి పోల్ అయ్యాయి. మొత్తంగా 90శాతానికి పైగా ఉద్యోగులు అయితే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మరో అవకాశమిస్తే డోన్ను అగ్రభాగాన నిలబెడతా

● బేతంచెర్లలో భారీ ర్యాలీ నిర్వహించిన ఆర్థిక మంత్రి బుగ్గనకు జననీరాజనం ● రూ.3వేల కోట్ల నిధులతో అభివృద్ధి అంటే ఏంటో చూపించాం ● ఉగ్గాని, బజ్జీల పొట్లం కట్టుకోవడానికే కూటమి మేనిఫెస్టో కరపత్రాలు
● చంద్రబాబు భవిష్యత్కే గ్యారంటీ లేదు.. భావితరాలకు ఎలా భరోసా?
● వేలాది జనం మధ్య భారీ ర్యాలీ అనంతరం సభలో మంత్రి బుగ్గన

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : బేతంచెర్ల ప్రజలు మరో అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అగ్రభాగన నిలబెడతానని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. బేతంచెర్ల పట్టణంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి బుగ్గన నివాసం నుంచి మొదలైన ర్యాలీకి అడుగడుగునా స్థానిక ప్రజలు జననీరాజనం పలికారు. తన ముత్తాత బీపీ శేషారెడ్డి కాలం నుంచి 'బుగ్గన' కుటుంబానికి అండగా ఉన్న బేతంచెర్ల ప్రజలకు శిరస్సు వంచి మంత్రి బుగ్గన నమస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ తరతరాల స్థానికేతరుల పాలనలో డోన్ నియోజకవర్గం ఏం అభివృాఎద్ధి సాధించిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాను రాజకీయాల్లోకి రావాలనుకున్నప్పుడు బేతంచెర్ల వాళ్లు కూడా రాజకీయాలు చేస్తారా అంటూ కొందరు అవహేళనగా మాట్లాడారని మంత్రి ప్రస్తావించారు. అలా అవమానించిన వారందరికీ చేతలతో సమాధానం చెబుతూ రూ.3వేల కోట్లతో డోన్ స్వరూపాన్ని మార్చినట్లు పేర్కొన్నారు. కూటమి మేనిఫెస్టో కరపత్రాలు కేవలం ఉగ్గాని, బజ్జీల పొట్లాలు కట్టుకోవడానికే ఉపయోగపడు తుందన్నారు. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు భవిష్యత్ కే గ్యారంటీ లేని పరిస్థితుల్లో భావితరాలకు ఎలా భరోసానిస్తారన్నారు. ఎవరు చెప్పేది నిజం..ఎవరి మాటంటే నమ్మకం..ఎవరు చేసింది అభివృాఎద్ధి అని ప్రజలు ఆలోచించి మరీ ఓటేయాలన్నారు. ముస్లిం మైనారిటీ బాలిక ఆయేషాకు చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీ ప్రకారం ఖాతాలో డబ్బులు వేశారా అంటూ మంత్రి బుగ్గన హిందీలో చేసిన ప్రసంగానికి ప్రజలు ఈలలు, కేరింతలు వేశారు. మంత్రి బుగ్గన వేలాది మంది జనానికి అభివాదం చేస్తూ ముందుకు సాగుతుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నృాఎత్యాలు చేశారు. బేతంచెర్ల రూపురేఖలు మార్చిన బుగ్గనకు రెండు భారీ గజమాలలతో స్థానిక ప్రజలు సత్కరించారు. పూలవర్షం కురిపిస్తూ అడుగడుగునా మంత్రి బుగ్గనకు బేతంచెర్ల ప్రజలు ఘనస్వాగతం పలికారు.

**ఐదేళ్లలో అభివృాఎద్ధి అంటే ఏంటో చూపిన మంత్రి బుగ్గన : ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి**



ఎంతో వెనుకబడిన డోన్ నియోజకవర్గాన్ని ఐదేళ్లలో అభివృాఎద్ధి చెందిన నియోజకవర్గంగా మంత్రి బుగ్గన మార్చారని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. తన పార్లమెంట్ లో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఇంత వేగంగా అభివృాఎద్ధిలో ముందుడం నిజంగా అద్భుతమన్నారు. తాగునీరు, సాగునీరు, ఆలయాలు, విద్యాలయాలు, రహదారుల వంటి సకల వసతులను ఏర్పాటు చేసి డోన్ అంటే బుగ్గన గుర్తొచ్చేలా చేశారన్నారు. ఇల్లు కట్టడానికే కనీసం రెండేళ్లు పడుతుంది.. కానీ మంత్రి బుగ్గన తక్కువ సమయంలో తన పార్లమెంట్ లో ఇన్ని పనులు పూర్తి చేసిన ఏకైక ఎమ్మెల్యే బుగ్గన ఒక్కరే అన్నారు. 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం ఇప్పటికే ఖాయమైందన్నారు. బాబొస్తే జాబొస్తుందని డప్పు కొట్టిన టీడీపీ కేవలం 32వేల ఉద్యోగాలిచ్చిందన్నారు. కోవిడ్ విపత్తు వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం 2 లక్షలకు పైగా ఉద్యోగాలను కల్పించిందన్నారు.



# రేపే ఇండియా కూటమి ఎన్నికల సభ

- ముఖ్య అతిథులుగా మల్లిఖార్జున్ ఖర్గే, సీతారం ఏచూరి, డి.రాజా
- 11న కడప సభకు రాహుల్ గాంధీ
- ఏఐసిసి ఏపి వ్యవహారాల బాధ్యులు మాణిక్కం ఠాగూర్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మేనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్లో ఇండియా కూటమి సభ జరుగుతుందని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, సి.పి.ఐ, సి.పి.యం. జాతీయ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి.రాజా లు హాజరవుతున్నారని తెలిపారు.

విజయవాడ ఆంధ్రరత్న భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అవినీతి, అక్రమాలు, ల్యాండ్, శ్యాండ్, భూకబ్జాలు గత అయిదేళ్ల కాలంలో నరేంద్ర మోదీకి కనిపించలేదని బిజెపితో అంటకాగుతున్న వైకాపా కు మోదీ కొమ్ముకాసారని, ఇప్పుడు అవినీతని గగ్గోలు పెడుతున్నారని, ఇది హాస్యాస్పదంగా ఉందని మాణిక్కం ఠాగూర్ అన్నారు. మే నెల 11వ తేదీన కడప సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారని తెలిపారు. ఏపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డి వివేకానంద రెడ్డి హత్య విషయంలో వారి కుటుంబానికి న్యాయం జరగాలని పోరాడుతున్నారని అన్నారు. 10వ తేదీన ఇండియా కూటమి ఎన్నికల సభ కరపత్రాన్ని మాణిక్కం ఠాగూర్ విడుదల చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ఏపిసిసి ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్, ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.గురునాధం, కొలనుకొండ శివాజి, ఏపిసిసి అడ్మినిస్ట్రేషన్, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రాజా, ప్రధాన కార్యదర్శి ఖుర్షిదా, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 13న ప్రజలు వైసీపీని ఫ్యాన్‌కి ఉరి వెయ్యాలి



- బొత్సతో మోదీని తిట్టిస్తున్న జగన్‌కి నేరుగా విమర్శించే దమ్ము ఉందా?
- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స జగన్‌కి తాకట్టు పెట్టారు
- జగన్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం
- పట్టాదారు పాసు పుస్తకాలపై ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర
- కూటమి అధికారంలోకి రాగానే హెూంగార్డుల జీతాలు పెంచుతా
- టీడీపీకి కంచుకోట.. ఉత్తరాంధ్రపై టీడీపీకి ప్రత్యేక ప్రేమ ఉంది
- చీపురుపల్లికి పరిశ్రమలు తెస్తా... తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి మీ పొలాలకు నీళ్లిస్తా
- చీపురుపల్లి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

చీపురుపల్లి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరి వెయ్యాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలువునిచ్చారు. గురువారం నాడు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.....మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తాం, పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు బొత్స ఏం చేశారు?విశాఖను సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్లకు బొత్స ఊడిగం చేశారు. ఉత్తరాంధ్ర.. టీడీపీకి కంచుకోట. ఉత్తరాంధ్రపై టీడీపీకి ప్రత్యేక ప్రేమ ఉంది. ఉత్తరాంధ్రలో ఎక్కువగా బీసీలున్నారు, ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టు పెట్టారు. ఉత్తరాంధ్ర పదవులన్నీ బొత్స కుటుంబానికే కావాలి. బొత్స సోదరుడు అప్పలనర్సయ్య గజపతి నగరం ఎమ్మెల్యే, మేనల్లుడు చిన్న శ్రీను జడ్పీ చైర్మన్, మరొక తమ్ముడు అప్పల నాయుడు నెల్లిమర్ల ఎమ్మెల్యే, బొత్స భార్య విశాఖ ఎంపీ ఉత్తరాంధ్రలో బొత్స కుటుంబం తప్ప ఇంక వేరే ఎవరూ సమర్ధులు లేరా? బొత్స కుటుంబానికి సీట్లు ఇచ్చారని జగన్ ఉత్తరాంధ్రను దోచుకున్నా పట్టించుకోవడం లేదు.

**మోదీ గురించి మాట్లాడే ధైర్యం జగన్ కి ఉందా?**

మోదీ అవినీతి పరుడని బొత్స మాట్లాడుతున్నారు. మోదీ గురించి బొత్స కాదు.. ధైర్యం ఉంటే జగన్ మాట్లాడాలి. మరుసటి రోజు జగన్ ఎక్కడుంటారో చూడండి. బటన్ నొక్కి ప్రజలకు జగన్ ఇచ్చినది ఎంత.. జగన్ తిన్నదెంత? 5 ఏళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా? జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే..ఎప్పుడూ నిజం మాట్లాడరు. సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ, అన్నక్యాంటీన్, పండుగ కానుకలు, చంద్రన్న భీమా వంటి 100 సంక్షేమ పథకాలు అమలు చేశాం. కానీ జగన్ రూ. 10 ఇచ్చి రూ. 100 దోచుకుంటున్నారు. జగన్ మ్యానిఫెస్టోలో పాత అంశాలే పెట్టి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నాడు. టీడీపీ హయాంలో ఒక్కసారి కరెంట్ చార్జీలు పెంచలేదు, నేడు 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. మద్య నిషేధంపై జవాబు చెప్పి జగన్ ఓటు అడగాలి. నాడు రూ. 60 ఉన్న క్వాటర్ నేడు రూ. 200 కి అమ్ముతున్నారు. ఈ డబ్బంతా జగన్ జేబులోకి వెళ్తున్నాయి. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? జగన్ కి ఓటడిగే అర్హత లేదు. జగన్ రెడ్డివి నకిలీ రత్నాలు. ప్రజల జీవితాలను మార్చేందుకే సూపర్ సిక్స్ తెచ్చాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు పెట్టింది నేనే. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీనే. మహిళలను ఆర్ధికంగా బలోపేతం చేసే బాధ్యత నాది.

**సూపర్ సిక్స్ :** ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నెలకూ. 1500 ఇస్తాం, తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా..ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలిస్తాం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సౌకర్యం కల్పిస్తాం. డ్రాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణం అందిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో మహిళల్ని లక్షాధికారుల్ని చేస్తాం. జగన్ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నాడు...ఇచ్చాడా? మెగా డీఎస్సీ అన్నాడు..ఇచ్చాడా? కూటమి అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీ పైనే పెడతా. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. చీపురుపల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. నెలకు నిరుద్యోగ భృతి రూ. 3 వేలిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏడాదికి రూ. 20 వేలిస్తాం. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలో మీ పొలాలకు నీళ్లిస్తా. సంపద సృాఎష్టించి ఆ సంపదను పేదలకు పంచుతా. ఫించన్ రూ. 200 ని రూ. 2 వేలకు పెంచా. కూటమి అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచే నెలకు రూ. 4 వేల పింఛన్ ఇంటి దగ్గరే ఇస్తాం. కానీ జగన్ మాత్రం 2028కి రూ. 500 కి పెంచుతాడంట. ఏది మంచిదో ప్రజలు ఆలోచించండి. మీ పట్టాధారు పాసువుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆ భూములేమైనా జగన్ తాత ఇచ్చాడా? వైసీపీ నేతలకు పిచ్చి పట్టింది, విచక్షణా మర్చిపోయారు. ఇప్పుడిచ్చిన పాసువుస్తకాలన్నీ చింపి చెత్తబుట్టలో వేస్తాం, ఆ వుస్తకాలు రద్దు చేసి కూటమి అధికారంలోకి రాగానే రాజముద్రతో పాసువుస్తకాలు జారీ చేస్తాం. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చారు, అది వస్తే మీ భూమి మీ పేరు మీద ఉండదు. 1 బీ, అడంగల్ ఏమీ ఉండదు. రికార్డులు తారు మారు చేసి తన వాళ్ల పేర్ల మీద రాసుకుంటారు. సెంటు భూమి అమ్మాలన్నా సైకో జగన్ అనుమతి కావాలి, అధికారంలోకి రాగానే ఈ చట్టం రద్దు చేస్తాం. ప్రజలు వైసీపీ ప్రభుత్వ ఉరి నుంచి బయట పడాలంటే మే 13 న జగన్ ఫ్యాన్ కి ఉరివేయాలి.

నేనొస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను వస్తే సంక్షేమ పథకాలు పెంచుతా, ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ప్రజల ఆదాయం పెంచుతాం. నేనొస్తే జగన్ మద్యం దోపిడి, ఇసుక దోపిడి, భూ కబ్జాలు, అక్రమ మైనింగ్ ఆగిపోతుంది అదే జగన్ బాధ. నేను వస్తే పేదలకు మేలు చేస్తా. పేదలకు న్యాయం చేసే ఏకైక పార్టీ టీడీపీ. ధాన్యం సేకరణలో రైతుల నుంచి అదనంగా 8 కేజీలను బొత్స అనుచరులు కమీషన్ల రూపంలో దోచుకుంటున్నారు. చీపురుపల్లిలో సైతం గంజాయి దొరుకుతోంది, బొత్సకు సిగ్గుంటే గంజాయిని కట్టడి చేసి మాట్లాడాలి. ఎర్రచందనం స్మగ్లర్లను వైసీపీ సీట్లిచ్చి ప్రోత్సహిస్తోంది. ఉత్తరాంధ్రను ఎడ్యుకేషన్, ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలనుకున్నా...కానీ జగన్ వచ్చి గంజాయికి కేంద్రంగా మార్చారు. రేవు ఎన్నికల్లో కౌరవ వద జరగాలి, ధర్మాన్ని పరిరిక్షించుకోవాలి.

ఓటు అనే వజ్రాయుధంతో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి. మాకేం అని ఓటు వెయ్యకుండా ఇంట్లో ఉండొద్దు, ఏ మాత్రం ఏమారినా తర్వాత గొడ్డలి మీ ఇంటికొస్తుంది. వివేకానందరెడ్డిని ఎలా చంపారో వివేకం సినిమాలో చూపించారు, ఆ సినిమా ప్రజలంతా చూడాలి. బాబాయిని గొడ్డలితో లేపేసి నారాసుర రక్త చరిత్ర అంటూ డ్రామాలాడారు, కోడికత్తి డ్రామా ఆడారు, నేడు గులకరాయి డ్రామా ఆడుతున్నారు. జగన్ ఎప్పుడైనా నిజాలు మాట్లాడారా? నిజం చెబితే జగన్ కి తల వెయ్యి ముక్కలవుతుంది , అందుకే నిజాలు చెప్పడు. నేను అధికారంలకోకి రాగానే సూపర్ సిక్స్ అమలు చేస్తాం, పేదల్ని ఆర్ధికంగా పైకి తెస్తాం. ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, పెండింగ్ బకాయిలన్నీ ఇస్తాం. హోంగార్డుల జీతం రూ. 9 వేల నుంచి రూ. 18 వేలకు పెంచింది నేనే. అధికారంలోకి వచ్చాక రూ. 25 వేలకు పెంచుతా. టీడీపీ,జనసేన బీజేపీ కార్యకర్తల జోలికొచ్చిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. ఖబడ్దార్. తోటపల్లిని ప్రారంభించింది నేనే, దాన్ని పూర్తి చేసి చివరి భూములకు నీళ్లిస్తాం. పెర్రో అలాయస్ కూడా రివైజ్ చేసి వాళ్లకు న్యాయం చేస్తాం. ఈ ప్రాంతంలో పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆర్.ఈసీకి సమస్యను పరిష్కరిస్తాం. మళ్లీ సొసైటీగా చేస్తాం. పొత్తులో భాగంగా ఎచ్చెర్ల బేజేపీ ఇవ్వటంతో ఇక్కడ కళా వెంకట్రావుకు సీటిచ్చాం. కిమిడి నాగార్జున భవిష్యత్ నేను చూసుకుంటా. కళా వెంకట్రావును ఎమ్మెల్యేగా అప్పలనాయుడిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.

# లండన్ పర్యటనపై జగన్‌కు సీబీఐ షాక్




హైదరాబాద్: ఏపీ సీఎం జగన్మో హన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసిం ది. ఈ నెల17 నుంచి జూన్ 1 వర కూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరువు న్యాయ వాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్లో కుమా ర్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరువు న్యాయవాది తెలిపా రు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్థుల కేసులో విచారణ జరు గుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరువు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14 కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగి యనున్నాయి.

ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్రెడ్డి విదేశీ పర్యటన ప్రణా ళిక బయటకు వచ్చింది. అది కాస్తా ఏపీలో చర్చనీయాంశంగా మారింది. ఆయన అక్రమాస్తుల కేసు లకు సంబంధించిన బెయి ల్ షరతుల్లో సీబీఐ కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్న నిషేధం ఉంది. ఈ క్రమంలోనే కోర్టు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ ఈ నెల 6న నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఆ కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం విచారణ చేపట్టారు. కుటుంబ పర్యటన నిమిత్తం ఇంగ్లండ్ (లండన్), స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని జగన్ తరవు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశిస్తూ విచారణను గురువారానికి వాయిదా వేశారు. నేడు సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈ నెల 14కు వాయిదా వేసింది.

# అమరావతిపై జగన్ రెడ్డికి శీతకన్ను



- అమరావతిపై జగన్ రెడ్డికి శీతకన్ను
- మూడు ముక్కలాటతో అమరావతిని విధ్వంసం చేసిన జగన్ రెడ్డి
- అమరావతి నిర్మాణం జరిగి ఉంటే లక్షల కోట్ల ఆదాయం.. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి
- రాజధాని కోసం 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతులు
- మిగులు భూములతో రాష్ట్రానికి 3 లక్షల కోట్ల ఆదాయం
- జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం.. అకాచకం, విధ్వంసం విపరీతం
- కూటమి నేతలు వర్ల రామయ్య, మాల్యాద్రి, లంకా దినకర్, యామిని శర్మ, శివశంకర్, అజయ్ వర్మ

గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్ రెడ్డి రాక్షస మనస్తత్వంతో రాజధాని అమరావతిని విధ్వంసం చేశాడని.. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడి మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశాడని కూటమి నేతలు మండిపడ్డారు. భూములు దోచుకునేందుకు విశాఖ రాజధాని అంటూ రుషులు నడియాడిన రుషి కొండకు గుండు కొట్టాడన్నారు. ప్రజలకు జగన్ మోసం అర్ధం అయ్యిందని, వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయ మన్నారు. జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసేది విశాఖలో కాదని సెంట్రల్ జైల్లో అని ఎద్దేవ చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ అసత్యవు మాటలు, అబద్దాలతో ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి భ్రమలో పెట్టి జగన్ అధికారంలోకి వచ్చాడు జగన్ రెడ్డి. మేధావులందరిని సంప్రదించి మన రాష్ట్ర రాజధాని దేవల రాజధాని అమరావతిలా అన్ని సౌకర్యలో కూడిన రాజధానిని నిర్మించుంకు చంద్రబాబు వూనుకున్నారు. నాడు పవిత్ర గంగా జలం, పవిత్ర మట్టిని తీసుకు వచ్చి ప్రధాని మోడీ ఆశీర్వదించారు. ఢిల్లీని తలదన్నే రాజధాని అమరావతి ఉండబోతుందని నాడు మోడీ తెలిపారు. ప్రపంచ యాత్రికులను ఆకర్షించే రాజధానిగా అమరావతి ఉండబోతుంది చెప్పారు. బొంబాయి నగరాన్ని తలదన్నే నగరంగా ఉండబోతుందని స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో చంద్రబాబు మీద విశ్వాస్వంతో అమరావతి రైతులు ఏమి ఆశించకుండా భేషరత్తుగా 33 వేల ఎకరాలు ఇచ్చారు. రాజధాని నిర్మాణం కావాలని, బౌద్ధ మత ప్రాచీనత కలిగిన రాజధానిగా వెలుగొందాలని రైతులు భూములు ఇవ్వడం హర్షణీయం. నేడు రాక్షస మనస్తత్వంతో ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో రాజధానిపై సీతకన్ను వేశాడు. రాజధానిని సర్వనాశనం చేశాడు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఒక్క సారి కూడా అమరావతి అనే మాట తన నోట రాలేదు. అమరావతి పట్ల రాక్షసుడు జగన్ రెడ్డి. మూడు రాజధానుల పేరుతో కుప్పిగంతులు వేశాడు. సరైన చదువు లేక, రాజకీయ అవగాహన లేక, చట్టాల గురించి తెలియక ఒక నియంత రాజులాగా వ్యవహరించాడు. కాని ఇది ప్రజాస్వామ్య రాజ్యం అని హైకోర్టులో మొట్టికాయలు వేశాక జగన్ రెడ్డికి తెలిసింది. కేంద్రం అమవరావతే రాజధాని అని చెప్పకపోతే చట్టంలో శాశ్వతంగా అమరావతి పేరు లేకుండా చేసేవాడన్నారు.

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ అమరావతి ఆంధ్రులు కల. జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో అమరావతి నిర్వీర్యం అయ్యింది. వికేంద్రీకరణ అంటూ మూడు ముక్కలాట ఆడాడు. మూడు ప్రాంతాల ప్రజలను మోసం చేశాడు. మూడు ప్రాంతాలను సర్వనాశనం చేశాడు. జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం. జగన్ రెడ్డిపాలనలో అభివృద్ధి తిరోగమనం, అవినీతి అంబరం, అకాచకం రాష్ట్రవ్యాప్తం, విధ్వంసం విపరీతం. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పెట్టుబడి ఆకర్షణలో అథమం, అస్మదీయులకు భూములు కట్టబెట ్టడంలో ప్రథమం. రాష్ట్ర వికేంద్రీకరణ అభివృద్ధిలో అమరావతి ఒక ముఖ్య భాగమని జగన్ రెడ్డి మరిచాడు. అంబరాన్ని అంటే అవినీతి కోసం మాత్రమే మూడు రాజధానులనే వాదదను తీసుకు వచ్చాడు.

విశాఖ కార్యనిర్వాహక రాజధాని అని ప్రకటిస్తాడు. సుప్రిం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో అటువంటిది ఏమి లేదని ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేశాడు. రాయలసీమలో హైకోర్టు అంటూ రాయలసీమ ప్రజలను మోసం చేశాడు. జగన్ రెడ్డికి పాలన మీద, రాజ్యాంగం మీద అవగాహన లేదు. ప్రజా వేధిక కూల్చివేత, రివర్స్ టెండర్ లతో రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు రాలేదు. అమరావతిని నిర్వీర్యం చేసి రాష్ట్ర వురోగతిని అడ్డుకున్నాడు. అమరావతే రాజధాని అని బీజేపీ నొక్కి వక్కానించి చెప్పింది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగావురం ఏర్పాటు ఇండస్ట్రియల్ కారిడర్ ఏర్పాటు ఈరోజుకు కూడా పూర్తి కాలేదు. వాటాల కోసం, కమీషన్ ల కోసం భోగావురం ఎయిర్ పోర్టు ఏర్పాటును జగన్ రెడ్డి ఆలస్యం చేశారు. రాబోయేది డబుల్ ఇంజన్ సర్కార్. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భోగావురం ఎయిర్ పోర్టును పూర్తి చేసి ఉత్తరాంధ్రలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. జగన్ రెడ్డి, జే గ్యాంగ్ దోపిడీలతో రాష్ట్రానికి రావాల్సిన కియ అనుబంధ పరిశ్రమలు రాలేదు. కూటమి అధికారంలోకి రాగానే రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాల్లో బెరైటీస్, బాక్సైట్, గ్రానైట్ పరిశ్రమల వాటాలకోసం జగన్ రెడ్డి చేసిన అవినీతి అరాచక అంశాలపై విచారణ జరిపిస్తాం. పారిశ్రామిక వేత్తలకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటాం. బౌగోళికంగా ఏపీ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంది. జగన్ రెడ్డి అమర్ రాజా బ్యాటరీస్ ను హైదరబాద్ కు తరిమికొట్టాడు. స్వాయాన తన వైసీపీ ఎంపీ ఏపీలో వ్యాపారం చేయలేనని పక్కరాష్ట్రలకు పారిపోయే దుస్థితి జగన్ పాలనలో ఉంది. కూటమి ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు ఊతమిస్తాం. జగన్ రెడ్డి చర్యలతో ఏపీలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకురావడంలేదన్నారు. జగన్ రెడ్డి రాక్షస చర్యలతో అమరావతి అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ నిధులు రాకుండా చేశాడు. ఆర్ 5 జోన్ లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని వారిని మోసం చేశాడు. అమరావతి భూములను తాకట్టుపెట్టి రుణాలు తీసుకోవడానికి వెళ్లారు. కేంద్రం విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగుళూరు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, బెంగుళూరు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ లకు సంబంధించి పారిశ్రామిక వాడలను అప్రూవ్ చేస్తే ఒక్క దానికి కూడా జగన్ రెడ్డి భూమి ఇవ్వలేదు. వెనుక బడిన ప్రకాశం కనిగిరి, చిత్తూరు ఏర్పేడులో రెండు నిమ్జ్ లకు అనుమతి ఇస్తే వాటి ఏర్పాటుకు జగన్ రెడ్డి భూమి కేటాయించలేదు. ఈ రెండు నిమ్జ్ లకు భూమి ఇచ్చినట్లు అయితే లక్షన్నర కోట్లు పెట్టుబడులు వచ్చేవి. దాదావు ఆరు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవి. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా రాజస్తాన్ లో నిమ్జ్ ఏర్పాటుకు కాంగ్రెస్ ముందుకు వచ్చి దాన్ని సద్వినియోగం చేసుకుంది. నక్కపల్లి నోడ్, మచిలీపట్నం నోడ్, కోపర్తిన నోడ్, శ్రీకాలహస్తి నోడ్ లలో పారిశ్రామిక కారిడార్ కు కేంద్రం ఆమోదిస్తే జగన్ రెడ్డి భూమి ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నాడు. రాష్ట్ర ప్రగతిని నిర్వీర్యం చేశాడు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్ మాట్లాడుతూ రాజధాని చుట్టూ జగన్ రెడ్డి రాజకీయాలను తిప్పాడు. జగన్ రెడ్డి విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తనాని మేకపోతు గాంభీర్యం తో మాట్లాడుతున్నాడు. అసెంబ్లీ కౌన్సిల్ లో ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని అమరావతి. అప్పుడు ఈ జగన్ రెడ్డి రాజధానికి కనీసం 30 వేల ఎకరాలు ఉండాలని ఉచిత సలహా ఇచ్చాడు. అమరావతినే రాజధానిగా చేయాలన్నాడు. 2015 ఏప్రిల్ లో జీవో నెంబర్ 95 ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి అనిస్పష్టం అందరి అనుమతితో నాడు స్పష్టం చేశారు. ప్రపంచమే ఆశ్చర్యపోయ్యే రీతిలో ల్యాండ్ పూలింగ్ సిస్టం ద్వారా రాజధాని కోసం 33 వేల ఎకరాలు సేకరించడం జరిగింది. చట్టసభల్లో ఆమోదించాక వెనక్కి వెళ్లే హక్కు ఏప్రభుత్వానికి ఉండదు. అభివృద్ధి వికేంద్రీకరణపేరుతో జనాలను జగన్ రెడ్డి మోసం చేస్తున్నాన్నాడు.

# ఓటేసి షర్మిలమ్మ కొంగు నింపండి

## పులివెందులలో వివేకా భార్య సౌభాగ్యమ్మ అభ్యర్థన



పులివెందుల : పులివెందుల రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఐదేళ్ల క్రితం హత్యకు గురైన వైఎస్ వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పులివెందుల ఎన్నికల ప్రచారానికి గురువారం (మే 9) ఆమె కూడా రావడం అందరిలోనూ ఆసక్తిని కలిగించింది. కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలకు మద్దతుగా సౌభాగ్యమ్మ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌభాగ్యమ్మ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. మన పులివెందుల ఆడ బిడ్డలు ఇద్దరు మీ ముందు ఉన్నారు. 5 ఏళ్లుగా పడుతున్న కష్టం మీకు తెలుసు. మన తెలుగు సంప్రదాయం ప్రకారం పుట్టింటికి వస్తే చీర, సారే పెట్టి పంవుతాం. మన ఆడబిడ్డలు పుట్టింటికి వచ్చి న్యాయం ఆడుతున్నారు. న్యాయం చేయడానికి ఇప్పుడు సమయం వచ్చింది. అందరం షర్మిలమ్మకి ఓటు వేసి గెలిపిద్దాం. ఓటు వేసి షర్మిలమ్మ కొంగు నింపాలి. ఓట్ల ద్వారా షర్మిల కొంగు నింపితే గెలిచి మన సమస్యలపై ఢిల్లీ వేదికగా పోరాటం చేస్తుంది. షర్మిలమ్మను గెలిపించాల్సిన అవసరం మనకు ఉంది. తిరిగి మనం వైఎస్ఆర్ పాలన చూడాలి. అది షర్మిలతోనే సాధ్యం. వివేకానంద రెడ్డి షర్మిలను ఎంపీ చేయాలని అనుకున్నాడు. అది అప్పట్లో జరగలేదు. ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది. పార్టీలకు అతీతంగా షర్మిలను గెలిపించి రాజన్న పాలన చూడాలి అని సౌభాగ్యమ్మ పులివెందుల ప్రజలకు పిలువు ఇచ్చారు.

## అప్పన్న అన్నదాన పథకానికి

# నాలుగు లక్షల విరాళం

- చందనోత్సవం సందర్భంగా అక్షయ ఆసుపత్రి విరాళం
- దాతల సహకారం ప్రశంసనీయం : కమిషనర్ సత్యనారాయణ



సింహచలం, సూర్య బ్యూరో ప్రతినిధి : సింహచలం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా నగరంలోని రైల్వే న్యూకాలనీకి చెందిన అక్షయ ఆసుపత్రి నాలుగు లక్షలు విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణకు చెక్కు రూపంలో దాతలు అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి వినియోగించాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో దాతల సహకారం అత్యంత ప్రశంసనీయమన్నారు.

ఎంతో మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాలకు విరాళాలు అందజేస్తున్నారన్నారు. సింహచలం దేవస్థానంలో పలు దేవాలయల్లో భక్తుల సంఖ్యకు తగ్గట్లుగా నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అదనవు కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఆలయ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొనగా సమన్వయకర్తగా ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు వ్యవహరించారు. ఈ సందర్భంగా దాతలకు చందనోత్సవ రోజున స్వామి నిజరూప దర్శనం భాగ్యం కల్పిస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. సింహగిరి పై గురువారం సాము గరిడీల కోలాహలం నెలకొంది.

# తెలుగుదేశం పార్టీకి జమాత్ ఉలమ ఏ హింద్ మద్దతు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలో ఆయన నివాసంలో ఉలమ ఏ హింద్ జాతీయ అధ్యక్షులు మౌలానా సుహైబ్ ఖాసిమి కలిసి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మౌలానా సుహైబ్ ఖాసిమి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టిడిపికి అండగా నిలవాలని జమాత్ ఉలమ ఏ హింద్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించామన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య విధానాలు పాటించే చంద్రబాబుకు మద్దతు తెలియజేయడం సంతోషకరమన్నారు. అంతే కాకుండా హైదరాబాద్ ను ఐటీ హబ్ గా తీర్చిదిద్ది దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం టిడిపి ప్రభుత్వం హజ్ హౌస్ లు, షాదీఖానాలు, ఉర్దూఘర్ లు నిర్మించారు.

అదే విధంగా దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం మహిళల పెళ్లికి అండగా నిలిచారు. రంజాన్ తోఫాను అందించారు. విదేశీ విద్య ద్వారా వందలాది మంది పేద ముస్లిం విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించారు. మొట్టమొదటిసారి ఉర్దూని రెండో అధికార భాషగా ప్రకటించింది టిడిపినే. ఉర్దూ స్పెషల్ డిఎస్సి ఇవ్వడంతో పాటు అబుల్ కలాం ఆజాద్ నేషనల్ యూనివర్సిటీ కోసం 200 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. కర్నూలులో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. రాజకీయంగా ముస్లిం సమాజానికి తోడ్పాటును అందించారు. ముస్లింలకు స్వయం ఉపాధి కోసం మొట్ట మొదటి సారిగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ని పెట్టింది కూడా టిడిపినే. భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంని భారత రాష్ట్రపతిని చేయడంతో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.

దేశంలోనే మొదటిసారిగా ఇమామ్, మౌజనులకు గౌరవ వేతనాలు ఇచ్చారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన టిడిపికి యావత్ ముస్లిం సమాజం వెన్నుదన్నుగా ఉంటుంది. అందుకే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ముస్లిం సోదరిడిపై ఉందని పిలువునిచ్చారు. చంద్రబాబు సీఎం అయితేనే ప్రజలకు, రాష్ట్రానికి మేలు జరుగుతుంది. కాబట్టి రాష్ట్ర భవిష్యత్ ను ముందుకు నడిపే శక్తి సామర్థ్యాలు ఆ అల్లా మీకు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థన చేస్తున్నానన్నారు.

ప్రపంచ స్వచ్ఛంద సంస్థల్లో అగ్రగామి రెడ్ క్రాస్ సొసైటీ నోబెల్ శాంతి పురస్కార గ్రహీత హెన్రీ డ్యునాంట్ ఇంటర్నేష నల్ కమిటీ ఆఫ్ రెడ్ క్రాస్ సంస్థను ప్రారంభించారు. హెన్రీ డ్యునాంట్ 08 మే 1828 రోజున జన్మించిన కారణంగా వారి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 08 మే రోజున ప్రపంచ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ దినం నిర్వహించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్, రెడ్ క్రిసెంట్ ఉద్యమ సూత్రాలను ప్రపంచ మానవాళికి వివరించే ప్రయత్నాలలో భాగంగా వరల్డ్ రెడ్ క్రాస్ డే పాటించుట జరుగుచున్నది. 1863లో జెనీవా సమావేశంలో రెడ్ క్రాస్ కమిటీ ఆఫ్ ఇంటర్నేషనల్ స్థాపించుటలో హెన్రీ డ్యునాంట్ పాత్ర ప్రధానమైనది. మొదటి ప్రపంచ యుద్ధం మిగిల్చిన మారణహోమం, క్షతగాత్రుల హాహాకారాలకు చలించిన రెడ్ క్రాస్ సంస్థ శాంతి స్థాపనతో పాటు అవసరార్థులకు అమూల్య ఉచిత సేవలను అందించి, ప్రపంచ దృష్టిని

**ప్రపంచ మానవాళి ముంగిట 'ఎల్ నినో' విపత్తు!**

ఆకర్షించడం జరిగింది.

రెడ్ క్రాస్ ఉద్యమ లక్ష్యాలను అవగాహన చేసుకోవడం, పౌరసమాజం సంఘీభావం తెలుపడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మానవ వేదనలను చెరువుతూ, ప్రాణాపాయాలను తగ్గిస్తూ, మానవ హక్కుల స్థాపన, వ్యక్తి గౌరవాన్ని కాపాడటం లాంటి ఆదర్శ సేవలను రెడ్ క్రాస్ సంస్థలు స్వచ్ఛందంగా తీసుకుంటాయి. ప్రకృతి విపత్తులైన భూకంపాలు, వరదలు, తుఫానులు లాంటివి జరిగిన సందర్భా లలో ప్రాణ, ఆస్తి నష్టాలను కాపాడడం అనాదిగా జరుగు చున్నది. స్వేచ్ఛ-స్వాతంత్ర్యత, మానవీయత, నిష్పాక్షికత, తటస్థత, విశ్వవ్యాప్తత, ఏకత, స్వచ్ఛందత అనే సూత్రాల వునాదులపై రెడ్ క్రాస్ సేవలు విస్తరించబడ్డాయి. నేటి ప్రపంచ వ్యాప్తంగా ఆకలి చావులు, హక్కుల ఉల్లంఘనలు, అణచివేతలు, సాయుధ పోరాటాలు, మారణహోమాలు, అంటువ్యా ధులు, ప్రాంతీయ పోరాటాలు, కరువుకాటకాలు, ప్రకృతి ప్రళయాలు లాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ఆయా సందర్భాలలో ప్రపంచ నలుమూలల విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థలు అద్వితీయ సేవలు అందిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థలో 95 మిలియన్ల స్వచ్ఛంధ కార్యకర్తలు అవసరార్థులకు అవిశ్రాంత సేవలు అందించగా 240 మిలియన్ల అభాగ్యులు లబ్ది పొందడం జరిగింది. ప్రపంచ రెడ్ క్రాస్ దినం సందర్భంగా పౌరసమాజం జనానికి అవసరమైన సేవలను ఉచితంగా అందించాలి. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరా లు, అవగాహనలు, అన్నదానాలు, అనాథాశ్రమాలకు చేయూ త, సామాజిక చైతన్యం, అవయవదాన ప్రతిజ్ఞలు, పర్యావరణ పరిరక్షణ లాంటి కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేపట్ట వచ్చు. విద్యాలయాల్లో బాలలు, యువతకు నిస్వార్థ సేవల పట్ల రుచిని పరిచయం చేయాలి. ప్రథమ ప్రపంచ యుద్ధంలో గాయపడిన భారతీయ సైనికులకు సంయుక్త యుద్ధ కమిటీ (సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ మరియు బ్రిటీష్ రెడ్ క్రాస్ సౌజన్యంతో) నేతృత్వంలో ఉపశమన చర్యలు చేపట్టారు. 03 మార్చి 1920న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని స్థాపిం చారు. నేడు భారతదేశవ్యాప్తంగా 700లకు పైగా శాఖల తో రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నారు. ప్రకృతి విపత్తులను నివారించ లేకున్నా దానిని తట్టుకోవడానికి విపత్తు నిర్వహణ వ్యవస్థలను సిద్ధం చేసుకోవచ్చు. యువతలో సేవా ప్రవృత్తిని నింపే సంస్థల్లో రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్స్, రోటరీ క్లబ్స్, యన్యస్యస్, యన్సిసి లాంటివి ప్రపంచవ్యాప్తంగా నిస్వార్థ ఉచిత సమాజ అవసర సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి. నేను నా కోసమే కాదు మీ కోసం అనే భావనను అందరూ జీర్ణించుకోవాలి. మన జీవితాలకు ఓ పరమార్థం ఉండేలా, అభాగ్యులను అక్కున చేర్చుకునేలా, పరహితం కోసం కొంత సమయాన్ని వెచ్చించేలా మన జీవితాలను నిర్మించుకోనటులో లభించే తృప్తి అనిర్వచనీయం. నేడు రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంధ సంస్థలతో పౌరసమాజం కలిసి పలు రకాలైన సేవలను నిర్భాగ్యులకు అందించే ప్రయత్నాలు చేయాలి. ఆకలిగా ఉన్నవుడు ఓ ముద్ద అన్నం, దప్పికగా ఉన్నవుడు ఓ గుక్కెడు నీరు, భయకంపితులైనవుడు ధైర్యాన్ని నూరిపోయడం, అవసరార్థులకు రక్తదానం లాంటి ఏ చిన్న సేవ చేసినా కొండంత తృప్తి అనుభవంలోకి వస్తుందని గుర్తుంచుకొని పరహిత ఆలోచనలకు పదును పెడదాం, మానవీయతను రుచి చూపుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలను క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

suryaeditpage@gmail.com

# గాంధారి పాత్ర పోషిస్తున్న ఎన్నికల కమిషన్

- స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ బాధ్యత కాదా?
- సంపన్న అభ్యర్థులు పొందే అనవసర ప్రయోజనాన్ని అరికట్టాలి
- ఎన్నికలలో మద్యం వినియోగం ఏరులై పారుతున్నా పట్టించుకునే వారేరీ
- సమయం సందర్భం లేకుండా ఖర్చు చేస్తున్న అభ్యర్థులను నిలువరించే ప్రయత్నం శూన్యం
- సమాచారం ఇచ్చినా ధీటుగా కనిపించని టాస్క్ ఫోర్స్ చర్యలు
- ఓటరు చైతన్యం కొరకు ఏర్పాటు చేయవలసిన సమావేశాలు తూతూ మంత్రమే

డా. యం. సురేష్ బాబు
9989988912




భారత ఎన్నికల సంఘం, సంక్షిప్తంగా ఇసిఐ అని పిలుస్తారు, ఇది భారతదేశంలో స్వేచ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలను నిర్వహించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను పెంపొందించే బాధ్యతను కలిగి ఉన్న స్వయం-పాలక రాజ్యాంగ నిర్దేశిత అథారిటీ. 1950 లో స్థాపించబడింది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1956 నుండి అధికార వనరులు పొందింది. ఆవిర్భవించిన నాటి నుంచి లోక్ సభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలను నిర్వహిస్తోంది. సామాజికంగా, అధికారం అంటే ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేసే సంస్థ. ఈ కోణంలో, అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యానికి కీలకమైన తన పనిని రాజీ లేకుండా చేయడానికి ఈసిఐకి అపారమైన అధికారాలను కేటాయించడం అవసరం. ఓటర్ల జాబితా తయారీ, దేశంలోని అన్ని ప్రధాన ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ బాధ్యతలను ఈసీఐకి అప్పగించారు. అందువలన భారత రాజ్యాంగం తన ప్రధాన లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అధికారాలను ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆకస్మిక పరిస్థితులు తలెత్తినప్పుడు తన ఇష్టానుసారం తగిన విధంగా వ్యవహరించే అధికారం ఈసీఐకి ఉంటుంది. ఈ అధికారాన్ని ఈసీఐకి ఇచ్చే ఆర్టికల్ 324 ప్లీనరీ నిబంధన, ఇది గతంలో తెలియని పరిస్థితిని ఎదుర్కోవడానికి అవసరమైన నిబంధనలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతమున్న పార్లమెంటరీ చట్టాలను ఉల్లంఘించనంత వరకు ఈ అధికారం అందుబాటులో ఉంటుంది. సి.జోస్ వి.శివన్ పిళ్ళై విషయంలో, భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ లోని యూనియన్ లిస్ట్ లోని ఎంట్రీ 72 స్టేట్ లిస్ట్ లోని ఎంట్రీ 37 కింద చట్టసభలకు ఇచ్చిన అధికారాలతో పాటు ఆర్టికల్ 324ను ప్రసాదించే అధికారాన్ని కలిపి చదవాలని భారత సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఎన్నికలను క్రమబద్ధీకరించే ముసుగులో ఉన్న కమిషన్ పూర్తిగా చట్టబద్ధతను చేపట్టజాలదని కూడా చెప్పారు. రాజకీయ పార్టీల మధ్య విలీన వివాదాలను పరిష్కరించే హక్కు ఈసీఐకి ఉంది. ఇటువంటి కేసుల్లో కమిషన్ ఒక ట్రిబ్యునల్ మరియు దాని ఉత్తర్వులపై అప్పీల్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 ప్రకారం సుప్రీంకోర్టులో ఉంటుంది. రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ జాతీయ పార్టీ లేదా ప్రాంతీయ పార్టీ హోదాలో ఉందో లేదో నిర్ణయించే అధికారం ఈసీఐకి ఉంది. ఎన్నికల ఖర్చులపై పరిమితి విధించే అధికారం ఈసీఐకి ఉంది. ఈ పరిమితిని ఎప్పటికప్పుడు సవరిస్తారు. సంపన్న అభ్యర్థులు పొందే అనవసర ప్రయోజనాన్ని అరికట్టడం ద్వారా నిష్పాక్షిక ఎన్నికలను సాధించాలనే ఉద్దేశంతో ఈ అధికారాన్ని ఇచ్చారు. ఎన్నికల సమయంలో చేసిన ఖర్చులకు సంబంధించిన అభ్యర్థుల నుంచి సమాచారం కోరే అధికారం ఈసీఐకి ఉంది. ఈ అధికారాన్ని ఉపయోగించడానికి కమిషన్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ నుండి వ్యయ పరిశీలకులు గా నియమించబడిన అధికారుల ను నియమిస్తుంది, వారు ఎన్నికల ఖర్చు యొక్క వ్యక్తిగత ఖాతా ను తనిఖీ చేస్తారు. ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థికి సంబంధించిన అన్ని వివరాలు ప్రచురించే అధికారం కూడా ఈసీఐకి ఉంది. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించాల్సిన అభ్యర్థి పూర్తి వివరాలు తెలుసుకునే ప్రాథమిక హక్కు ఓటరుకు ఉంది, అటువంటి సమాచారాన్ని పొందే హక్కు ప్రజాస్వామ్య భావన నుండి విశ్వవ్యాప్తంగా గుర్తించబడిన సహజ హక్కు అని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) లో అంతర్భాగమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒపీనియన్ పోల్స్ వంటి ఓటింగ్ ధోరణుల ప్రచురణను నిరోధించే అధికారం ఈసీఐకి ఉంది. ఎన్నికల సంఘం బదిలీ చేసే అధికారం కలిగి ఉంది మరియు ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగులు లేదా అధికారులను రిలీవ్ చేసే అధికారం ఉంది, అటువంటి చర్యలను వదిలేయకపోతే స్వేచ్ఛాయుత మరియు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కు ఆటంకం ఏర్పడుతుంది. అనురాగ్ గుప్తా వర్సెస్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కేసులో జార్ఖండ్ హైకోర్టు తనను విధుల నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై పిటిషనర్ దాఖలు చేసిన సవాలును తోసివుచ్చింది. కొన్ని సందర్భాల్లో ఎన్నికల తేదీని వాయిదా వేసే అధికారం ఈసీఐకి ఉంటుంది. దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించడం ద్వారా రాజకీయాలను నేరరహితం చేసే అధికారం ఈసీఐకి ఉంది, తద్వారా నేర నేపథ్యం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించవచ్చు. 1956 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 7(బి), 8 నుంచి 10-ఎ సెక్షన్లతో పాటు భారత రాజ్యాంగంలోని 102, 191 అధికరణల్లో ఈ అంశాన్ని పొందుపరిచారు. ఎన్నికల షెడ్యూల్ను నిర్ణయించే అధికారం ఈసీఐకి ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఓటర్ల జాబితా నిర్వహణ హక్కును ఈసీఐకి స్పష్టంగా కల్పించింది. ఈసీఐ రాజకీయ పార్టీలకు మాత్రమే గుర్తులు కేటాయిస్తుంది. కొన్ని చిహ్నాలు రిజర్వ్ చేయబడినవిగా గుర్తించబడతాయి, మరికొన్ని ఉచితమైనవిగా గుర్తించబడతాయి. రిజర్వ్డ్ గుర్తులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులకు మాత్రమే కేటాయిస్తారు, ఇతర అభ్యర్థులకు ఉచిత గుర్తులు అందుబాటులో ఉంటాయి. చిహ్నానికి సంబంధించిన వివాదానికి సంబంధించి ఈసీఐ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.


రీపోలింగ్ కు ఆదేశించే హక్కు ఈసీఐకి ఉంది. ఆర్టికల్ 324 ప్రకారం రిటర్నులు దాఖలు చేసిన చివరి తేదీ నుంచి 10 రోజుల్లోగా పోలింగ్ లేదా ఓట్ల లెక్కింపు సమయంలో శాంతిభద్రతలు విచ్ఛిన్నం కావడం వల్ల ఎన్నికలను తిప్పికొట్టే అధికారం ఈసీఐకి ఉంది.

పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ సిట్టింగ్ సభ్యుడు ఎన్నికల సమయంలో అవకతవకలకు పాల్పడినట్లు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు నిర్ధారించిన తరువాత, అటువంటి వ్యక్తిని అనర్హులుగా ప్రకటించాలా వద్దా అనే దానిపై అభిప్రాయం తెలిపే హక్కు ఈసిఐకి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103, 192 ప్రకారం పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు సిట్టింగ్ సభ్యుల అనర్హత కు సంబంధించిన విషయాలు రాష్ట్రపతి, గవర్నర్ కు అభిప్రాయం తెలిపే హక్కు ఈసీఐకి ఉంది. అప్పటి చట్టప్రకారం చట్టసభల్లో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసే లేదా తగ్గించే అధికారం ఈసీఐకి ఉంది. ఎన్నికల కమిషన్ కు చాలా అధికారాలు, హక్కులు ఉన్నా పనితీరులో చాలా పేలవంగా ఉంటున్నది. తప్పుడు అఫిడవిట్ల విషయంలో, అభ్యర్థులు డబ్బు ఖర్చు చేసేటప్పుడు సరైన రిజిస్టర్ మైంటైన్ చేయకపోవడం, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు ఉత్సవ విగ్రహాలుగా ఉండడం. నామినేషన్ రోజున ర్యాలీ వందల సంఖ్యలో వాహనాలు రావడం, కొన్ని చోట్ల ఏనుగులు, ఒంటెలు వినియోగించడం, కరపత్రాలు, హోర్డింగ్ లపై ప్రచురణ కర్త పేరు లేకపోవడం, ప్రధాన కూడళ్లలో ఇబ్బందికరంగా ఫ్లెక్సీలు ఉండడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం వినియోగం ఏరులై పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఒక్క వాహనానికి పెర్మిషన్ తీసుకుని పదుల వాహనాలలో డీజే సౌండ్స్, విపరీతమైన ధ్వని కాలుష్యం ఉన్నా పట్టించుకోరు. డబ్బు మద్యం వస్తువులు బహుమతులు నిర్వాసిత ప్రాంతాలలో మద్యం భోజనాలు అరికట్టలేక పోతున్నారు. రెసిడెన్షియల్ ఏరియాల్లో బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నారు. సమయం సందర్భం లేకుండా ఖర్చు చేస్తున్న అభ్యర్థులను నిలువరించే ప్రయత్నం చేయడం లేదు. పట్టణ ప్రాంతాలల్లో ఓటింగ్ శాతం పెంచడానికి డిమాండ్ లేని స్టార్ కాంపెయినర్ పేరుతో లక్షలు లక్షలు వెచ్చిస్తున్నారు కానీ ప్రతిసారి ఓటింగ్ పెంచడంలో విఫలమయ్యారు. స్వీప్ కార్యక్రమం వృథా ప్రయాసగా మారింది. గత ఎన్నికల్లో బూత్ లెవెల్ ఆఫీసర్లు పోలింగ్ స్లిప్పు ఇవ్వకుండా కమ్యూనిటీ హాల్ లో, దేవాలయాల్లో ప్రత్యక్షమయ్యాయి. బూత్ లెవెల్ ఆఫీసర్ల సమాచారం వెబ్సైట్ లో పొందుపరచలేదు. కొన్ని చోట్ల పొందుపరచిన అవి 1234567890, 111111111 అని ఉండడం జరిగింది. ఎన్నికల సమయంలో ఎవరైనా సమాచారం ఇచ్చినప్పుడు దానికి ధీటుగా టాస్క్ ఫోర్స్ చర్యలు లేకుండా ఉంటున్నాయి. ఓటరు చైతన్యం కొరకు ఏర్పాటు చేయవలసిన సమావేశాలు నిర్వహించరు. ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు ఏర్పాటు చేస్తే వాటికి చుట్టపు చూపుగా వెళ్లడం తప్ప, విద్యార్థులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యం పై పనికొచ్చే పోటీలు నిర్వహించరు. పాటలు బహుళ ప్రాచుర్యం చేయమని ఎంతో శ్రమకోర్చి ఇస్తే ఇంతవరకు జిల్లా ఎలక్టోరల్ ఆఫీసర్లకు పంపలేదు. చిత్తశుద్ధి లేని అధికారులను ఏమనాలి.

# ఫాసిస్టు పరిపాలనను పాతాళంలో పాతరేయ్యండి!

నీరుకొండ ప్రసాద్
9849625610

- ఏది సత్యం,ఏది అసత్యం,ఏది న్యాయం,ఏది అన్యాయం గుర్తించాలి
- పెను చీకటిలో మగ్గుతున్న ఆంధ్రప్రదేశ్ లో పౌరజీవనం
- అధికారం గర్వంతో,లెక్కలేని తనంతో,రాక్షస పాలన
- కన్నుమిన్ను గాన కుండా ప్రజాస్వామ్యం నుగ్గు,నుగ్గు
- అందరిపై అక్రమ కేసులు పెట్టి వేధించి సునాకానందం



భాధ్యాతా యుతమైన మైన పౌరులు క్రియాశీలంగా వ్యవహరించక పోతే అధములు,ఫాసిస్టులు పాలకులుగా వచ్చి చట్టాలు చేసి మన జీవితాలను శాసిస్తారు అన్నారు ప్లేటో మహాశయుడు. ఏది సత్యం,ఏది అసత్యం,ఏది న్యాయం,ఏది అన్యాయం అనే అంశాలను గుర్తించి ప్రజలు వేసే ఓటు ప్రజా పీడన విముక్తికి,రాష్ట్ర ప్రజల బంగారు భవితకు బాటలు పడాలి.రెండు మూడు దేశాల్లో పాసిజం అంటే ప్రజలకు తెలియడానికి మూడు దశాబ్ధాలు పట్టింది.కానీ జగన్ పాలనలోపాసిజం అంటే ఏమిటో,ఎలా ఉంటుందో తెలియడానికి పాలన ప్రారంభించిన మొదటి రోజే ప్రజావేదిక కూల్చి వేత ద్వారా చూపించారు సియం జగన్ రెడ్డి.శిశుపాలుడుని నూరు తప్పులు వరకు శ్రీ కృష్ణుడు క్షమించినట్లే ఫాసిస్టు పాలనను ప్రజలు ఇన్నాళ్లు భరించారు.

కావున ఇక భరించాల్సిన అవసరం లేదు. విజ్ఞులు అయిన ఓటర్లు వివేకం చూపించి ఫాసిస్టు నైజంతో వికృతం గా వ్యవహరించిన తుగ్లక్ పాలనకు ఓటర్లు గుణపాఠం చెప్పాలి. ఫాసిస్టు కు ఓటు తో శిక్ష విధించాలి. అయిదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాక్షస సంస్కృతి విషమించింది. జగన్ పాలన జనం నెత్తురు కళ్లజూసే పచ్చి కిరాతకులు ఆటవిక రాజ్యం ఏలుతున్న తాలిబన్లను తలపించింది. ఫాసిజం తలకెక్కించు కొన్న వ్యక్తి పాలనలో ప్రజాస్వామ్యం,రాజ్యాంగం,మానవీయ విలువలు మంటకలిసి పొయ్యాయి.అయిదేళ్లుగా రాష్ట్రం రావణ కాష్టంలా రగులుతూనే వుంది, రాష్ట్రం అశాంతి,అలజడులతో అట్టుడిగిపోతుంది. అయిదేళ్లుగా చంద్రబాబు కట్టిన కట్టడాలు కూల్చడం,ఆయన పథకాలు రద్దు చేయడం, రంగులు వెయ్యడం,తొలగించడం అభివృద్ధి ని రివర్స్ చెయ్యడం,ఎంక్వయిరీలు వేయడం తప్ప చేసింది సూన్యం .అధికారమదంతో కన్నుమిన్ను గాన కుండా ప్రజాస్వామ్యాన్ని నుగ్గు,నుగ్గు చేశారు. చట్టం,న్యాయం,ధర్మం ,ప్రజాస్వామ్యం,రాజ్యాంగం తో నాకు సంభంధంలేదు.నేను చేసిందే చట్టం, నేను చెప్పిందే వేదం,నేను రాసిందే రాజ్యాంగం అన్న విధంగా నిరంకుశంగా వ్యవహరించారు. అధికారం గర్వంతో,లెక్కలేని తనంతో,రాక్షస పాలన సాగించారు.ముస్సోలినీ, సద్దాం హుసేన్, ఇడీ అమీన్, హిట్లర్,కిమ్ ఆలోచనల ప్రతి రూపమే జగన్ అని చెప్పాలి, అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. నాకు తిరుగు లేదు,ఎదురులేదు అని విర్రవీగిన నియంతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. కావునా ప్రజానీకం తిరగబడి మహ నియంతలనే నేలమట్టం చేసిన విధంగా ఫాసిస్టు జగన్ రెడ్డి పరిపాలనను ప్రజలు పాతాళంలో పాతరేయాల్సివుంది. అహంకారంతో,వ్యాడలిస్ట్ స్వభావంతో పరిపాలన సాగించారు. జగన్ ప్రభుత్వ,వేధింపులు,సాధింపులు,నియంతృత్వంపై జాతీయ,అంతర్జాతీయస్థాయిలో చర్చ జరిగింది.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి 144, సెక్షన్ 30 యాక్టు నిరంతరం అమలు చేశారు.స్వాతంత్రోద్యమంలోకానీ, 1975 నాటి ఎమర్జెన్సీలో కానీ అలాంటి పరిస్థితులు చూడలేదు. ఏపీలో నయా ఎమర్జెన్సీ పరిస్థితులు కల్పించారు..అయిదేళ్ళుగా ప్రతిపక్షాలను,ప్రజా సంఘాలను,ప్రజలను హౌస్ అరెస్టులు చేసి ఇళ్లనే జైళ్లుగా మార్చేసారు.ఆంధ్రప్రదేశ్ లో పౌరజీవనం పెను చీకటిలో మగ్గింది. రాజ్యాంగం ప్రభోధిస్తున్న విలువలు కనుమరుగు అయ్యాయి.పౌరుల పీక నులమడం నరహంతక, నియంతల నైజం . పౌర హక్కులకు రక్షకులుగా పనిచేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరించారు. అందరిపై అక్రమ కేసులు పెట్టి వేధించి సునాకానందం పొందారు. ప్రజాస్వామ్య,రాజ్యాంగ విలువలకు వలువలు ఊడపెరకడంలో జగన్ రెడ్డి ప్రతిభ వెలిగిపోయింది. ఆంధ్రప్రదేశ్ లో నేరగాళ్ల వర్గంగా పోలీసు వ్యవస్థ అప్రదిష్ట మూటగట్టుకొన్నది. దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ ఏపీ పోలీసుల నిఘంటువులో మరుగున పడిపోయింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొందరు పోలీసులే రాష్ట్రాన్ని పాలించారు.అధికారం పక్షం ఎంత అనైతికంగా,అప్రజాస్వామికంగా అరాచకంగా వ్యవహరించినా పోలీసులది ప్రేక్షక పాత్రే .అయిదేళ్లుగా చంద్రబాబు కట్టిన కట్టడాలు కూల్చడం,ఆయన పథకాలు రద్దు చేయడం, రంగులు వెయ్యడం,తొలగించడం అభివృద్ధి ని రివర్స్ చెయ్యడం,ఎంక్వయిరీలు వేయడం తప్ప చేసింది సూన్యం

ఇది ప్రజాస్వామ్యమా?లేక రాచరికమా? పోలీసులు వున్నది ఎవరికోసం అన్న విధంగా వ్యవహరించారు. తాడేపల్లి ప్యాలెస్ ఆడమన్నట్లు పోలీసులు ఆడారు. రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ అధికార పార్టీకేనా? ప్రతిపక్షాలకు ఏమాత్రం ఎలాంటి హక్కులుండవా? అన్న అభిప్రాయం కలిగించారు. ప్రభుత్వానికి రక్షకులుగా,పజ్రల,పత్రిపక్ష భక్షకులుగా బిరుదులు అందుకొన్నారు కొందరు పోలీసులు. చట్టాన్ని రక్షించడానికి అధికారం ఇస్తే పోలీసులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని పాలక పక్షానికి ఊడిగం చేసారు. న్యాయస్థానాలు సైతం వ్యవస్థీకృత నేరగాళ్లుగా చివాట్లు పెట్టినా కొందరు పోలీసులు మాత్రం తాము అలంకరించుకొన్న అసమాన కీర్తి కిరీటాలను తొలగించుకోవడానికి ఇష్టపడలేదు .మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామని మీకు గుర్తుందా అని సాక్షాత్తు రాష్ట్ర న్యాయస్థానమే నిల దీయాల్సి వచ్చింది .ఐపిఎస్ అంటే ఇండియన్ పోలీస్ సర్వీస్- కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఐపీఎస్ లు వైసిపి పొలిటికల్ సర్వీస్ గా మర్చారు.రాజ్యాగ నిర్మాతలు నిర్ధేశించిన కర్తవ్యాలను సంపూర్ణంగా నిర్వర్తించాల్సిన పోలీసులు జగన్ రెడ్డి అప్పగించిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించారు.అధికారపార్టీ నాయకులు ఎలా చెబితే అలా కేసులు నమోదు చేస్తూ పాలకులకు కొందరు పాలేర్లుగా పనిచేసారు పోలీసులు .మానవ హక్కుల భక్షకులుగా మారి అధికార పార్టీ పట్ల అపారస్వామి భక్తి ప్రదర్శించారు.ఏపీని ఏక చ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్నజగన్ రెడ్డి తనను ప్రశ్నించిన,విమర్శించిన వారిపైకి ఖాకీలను ఉసిగొల్పికక్ష తీర్చుకోవంలో ఘన చరిత్ర సాధించారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని అరాచకాలను పాల్పడినా వారిపై ఎలాంటి చర్యలూ వుండవు. ప్రతిపక్షాలు ఏ నిరసన కార్యక్రమం తలపెట్టినా అక్రమ కేసులు బనాయించారు. ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబుఇంటి పై దాడి చెయ్యడానికి వెళ్లిన వారిపైనా,తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడిచేసి ధ్వంసం చేసిన వారిపై ఎటువంటి చర్యలు లేవు. అధికార పక్షంలో ఉన్న వాళ్ళు ప్రతి పక్షం వారి కళ్ళుపొడిచినా, కుళ్ళబొడిచినా, కాళ్ళువిరిచి కత్తులతో పొడిచినా,శిరోమండలాలు చేసినా,హత్యలు చేసినా పట్టించుకొన్న దిక్కులేదు.అధికార పార్టీనేతల ఆదేశాలతో నిందితులను బాధితులుగా, బాధితులను నిందితులుగా మార్చారు.

రాజ్యాంగ బద్ధంగా పాలన సాగిస్తామని ప్రమాణం చేసి అధికార పీఠం అదిష్టించిన జగన్ రెడ్డి ఆ ప్రమాణాన్ని పాతాళంలో పాతరేశారు. జగన్ ఫాసిస్టు క్రూర మనస్తత్వానికి అధికారం తోడై ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం మంటకలిసి పోయింది. తమ ప్రభుత్వానికి ఎవ్వరూ ఎదురు రాకూడదని,తమకు అందరూ భయపడాలని నిరంకుశంతో,నిర్భందాలతో పాలన సాగించారు. ఐదేళ్లలో ప్రతిపక్ష నాయకుడు,జడ్ ప్లస్ భద్రతలో వున్నచంద్రబాబు పై జరిగిన దాడులకు లెక్కలేదు .రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపెందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయి పై వైసిపి నాయకులు రాళ్ళు,చెప్పులతో దాడి చేస్తే దాన్ని సమర్థించే విధంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుఎవరికైనా ఉందంటూ డిజిపి సమర్థించారు..ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో పర్యటనకు అనుమతి ఇచ్చి చంద్రబాబు కాన్వాయ్పై రాళ్ల దాడి చెయ్యడం,భద్రతా సిబ్బంది తలలు పగల గొట్టడం.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి,ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదా?దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా,ఎన్ ఎస్ జి భద్రత వున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వం,పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషం. ప్రశాంతంగా జరుగుతున్నతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు వస్తున్నవిశేష ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేని తనంతో కవ్వింపు చర్యలతో ఎక్కడికక్కడ దాడులకు తెగబడి అడ్డుకొన్నారు. పాదయాత్ర లో వైసిపి కార్యకర్తలు జెండాలు, కర్రలు, రాళ్లు చేత బూని స్వైర విహారం చేస్తున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే . సమతూకం పాటించాల్సిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీని రక్షించడానికి ఆత్రుత చూపిస్తుంది. జగన్ రాక్షస పాలనకు నిర్భందాలకు,విధ్వంసానికి పోలీసులు సహకరించారు. ప్రజలకు విధేయులుగా వుండాల్సిన పోలీసు వ్యవస్థ పాలకులకు విధేయులుగా వున్నామని నిరూపించుకోవడానికి పోలీసు వ్యవస్థ అంతులేని ఆరాటం ప్రదర్శించారు.ఎంత మెజారిటీ ఉన్నది అన్నది ముఖ్యం కాదు.ఎలా పరిపాలిస్తున్నామన్నది ముఖ్యం.మెజారిటీ గవర్నమెంట్ అయినా,కోలేషన్ గవర్నమెంట్ అయినా పరిపాలన రాజ్యాంగ బద్ధంగా సాగాలి. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరించడం కని,విని ఎరుగనిది.ఎన్నికల సంఘం పై కులం పేరుతో విషం కక్కారు.అమరావతి రాధానికి కులం ఆపాదించారు.జగన్మోహన్ రెడ్డి సీయం అయిన దగ్గరనుండి యదేచ్ఛగా అన్నిఉల్లంఘనలే,రాజ్యాంగం,ప్రజాస్వామ్యం అన్నా గౌరవలేదు.న్యాయవ్యవస్థ అంటే లెక్కలేదు.చట్టసభల ఔన్నత్యాన్నినేలమట్టం చేశారు.మీడియా పై నా ఉక్కు పాదం మోపారు .ప్రజాస్వామ్యానికి వున్ననాలుగు మూల స్తంభాలను కుప్ప కుల్చారు.ఎస్సీలపై ఎస్సీ,ఎస్టీ అట్రా సిటీ కేసులు పెట్టడం,రైతులకు బేడీలు వెయ్యడం,ఫీజులు అడిగిన విద్యార్థుల పై అత్యాచార సెక్షన్ల కింద కేసులు పెట్టడం,అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసిన వ్యక్తి పై 409 కింద కేసు పెట్టడం,ప్రతిపక్ష నాయకుల పై 307 కింద కేసులు పెట్టి ఇండియన్ పీనల్ కోడ్ ఐపిసి కి బదులు వైసీపీ పీనల్ కోడ్ అమలు చేశారు.కావున విజ్ఞులు అయిన ఓటర్లు వివేకం చూపించి ఫాసిస్టు నైజంతో వికృతం గా వ్యవహరించిన తుగ్లక్ పాలనకు ఓటర్లు గుణపాఠం చెప్పాలి. హద్దులు దాటిన జగన్ అహంభావానికి ప్రజలు బుద్ధి చెప్పాలి.ప్రజల తిరుగుబాటుతో ప్రపంచ చరిత్రలో ఎందరో నియంతలు కాలగర్భంలో కలిసిపొయ్యారు. కావునా కన్నుమిన్ను గానకుండా ఎగిరెగిరి పడిన ఫాసిస్టు పరిపాలన ను పాతాళంలో పాతరేయాలి.

# ప్రపంచ మానవాళి ముంగిట 'ఎల్ నినో' విపత్తు!

ప్రపంచ వాతావరణ సంస్థ (వరల్డ్ మెటీరొలాజికల్ ఆర్గనైజేషన్, డబ్ల్యూయంఓ) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది చివరలో ఎల్ నినో అనబడే వాతావరణ ప్రతికూల మార్పు రావచ్చుననే విషయం ప్రపంచ మానవాళిని భయపెడుతున్నది. ఎల్ నినో, లా నినా సదరన్ ఆసిలేషన్ (ఈయన్యస్ఓ) వలయాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలు వాతావరణ మార్పులకు లోనవుతాయని విర్ణించబడింది. గత మూడేళ్లుగా కొనసాగుతున్న లా నినా ప్రభావం క్రమంగా తగ్గుతూ రానున్న రోజుల్లో ఎల్ నినో చక్రం పునరావృతం కావచ్చుని తెలుస్తున్నది. గత 8 ఏండ్లలో ప్రపంచం అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేసిందని, లా నినా ప్రభావంతో గత 3-ఏండ్లలో కొంత వరకు ఉష్ణోగ్రతలు తగ్గడం, అధిక వర్షపాతం నమోదు కావడం గమనించారు. 2016లో ఎల్ నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం చూశాం. రానున్న ఏండ్లలో ఎల్ నినో ప్రభావం పెరుగుతూ ప్రపంచవ్యాప్తంగా వేడి గాలులు, ప్రతికూల వాతావరణ మార్పులు, కరువు కాటకాలు, కొన్ని ప్రాంతాల్లో అకాల వర్ష భీభత్సాలు ఎదురు కావచ్చుని హెచ్చరిస్తున్నారు. !

ఎల్ నినో అనబడే స్పానిష్ పదానికి లిటిల్ బాయ్ అని, లా నినా పదానికి లిటిల్ గర్ల్ అని అర్థాలు ఉన్నాయి. సహజ సిద్ధంగా కేంద్ర తూర్పు ఉష్ణమండల పసిఫిక్ మహా సముద్ర ఉపరితలం అధిక తాపాన్ని లేదా వేడిని పొందడాన్ని ఎల్ నినోగా అర్థం చేసుకోవాలి. సగటున ప్రతి 2 నుండి 7 ఏండ్లలో ఒకసారి ఏర్పడే ఎల్ నినో ప్రభావంతో దక్షిణ ఆసియా/ఆస్ట్రేలియా/ఇండోనేషియా ప్రాంతాలు తీవ్ర కరువును ఎదుర్కొంటాయని, మరో వైపు దక్షిణ అమెరికా/ఆఫ్రికా/సెంట్రల్ ఏసియా ప్రాంతాల్లో అతివృష్టి రావచ్చుని తెలుస్తున్నది. ఎల్ నినో ప్రభావంతో సముద్ర ఉపరితల జలాలు వేడెక్కి పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో హరికేన్లు కూడా రావచ్చుని తెలుస్తున్నది. ఎల్ నినో/లా నినా సదరన్ ఆసిలేషన్ వలయాల మూలంగా వేడి తగ్గుతూ చల్లదనం అనుభవంలోకి రావడాన్ని లా నినా అని అర్థం చేసుకోవాలి. లా నినా ప్రభావంతో సముద్ర ఉపరితలం చల్లబడి అధిక వర్షాలతో పాటు భూతాపం కూడా తగ్గడం గమనించవచ్చు.

ఎల్ నినో ఏర్పడితే నైరుతీ రుతుపవనాలు బలహీనపడి, భారతదేశంలో తక్కువ వర్షపాతం నమోదు కాబడి వ్యవసాయం దెబ్బతిని, కరువులు సంభవిస్తాయని నిర్ధారణకు వచ్చారు. మార్చి మొదటి వారం నుంచి ఇండియాలోని 13 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అతిగా వేడెక్కడం గమనించారు. మూడేళ్ల తరువాత మార్చి 2023లో లా నినా ముగిసి రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం ప్రారంభం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఎల్ నినో, లా నినా సదరన్ ఆసిలేషన్ (ఈయన్యస్ఓ) వలయాల ప్రభావంతో మే/జూన్ 2023లో తటస్థ స్థితి నుంచి ఎల్ నినో బలపడుతూ సెప్టెంబర్ నాటికి 80 శాతం పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. 2023 జూలైలో ఎల్ నినో బలపడి ఏడాది వరకు కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌజ్ వాయువుల ఉద్గారాలతో భూతాపం పెరగడం, వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకోవడంతో ప్రపంచ మానవాళి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం తప్పనిసరి అవుతున్నది. 2022, 2026ల మధ్య ఉష్ణోగ్రతలు తాత్కాలికంగా 1.5 డిగ్రీల సెల్సియస్ పెరగవచ్చుని, దీని వల్ల జరిగే వాతావరణ ప్రతికూల మార్పులతో పరిస్థితులు మరింత విషమించవచ్చుని అంచనా వేస్తున్నారు.

ఎల్ నినో ఏర్పడిన ప్రతిసారి వర్షపాతం తగ్గుతుందనే నియమం కూడా ఏమీ లేదు. 1951 నుంచి నేటి వరకు ఏర్పడిన 15 ఎల్ నినో సందర్భాల్లో 6 ఎల్ నినోల కాలంలో సాధారణ లేదా అంత కన్న ఎక్కువ వర్షపాతం నమోదు కావడం గమనించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రతికూల వాతావరణం, కరువులు, తక్కువ వర్షపాతం, ఉష్ణోగ్రతలు పెరగడం లాంటి కారణాలతో ప్రపంచ మానవాళి ఆహార భద్రతపై తీవ్ర విఘాతం కలుగుతుందని విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు చేయి చేయి కలిపి వాతావరణ ప్రతికూల ప్రభావాలను తగ్గించేలా సకాలంలో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రపంచ వాతావరణ సంస్థతో పాటు పౌర సమాజం కోరుకొంటున్నది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# బిజినెస్

## పోగోలో స్నేహం గొప్పదనాన్ని చాటిచెప్పే 'జై జగన్నాథ్"

ముంబయి : భారతదేశంలో చిన్నారులకు అత్యంత ఇష్టమైన ఛానెల్ అనగానే ప్రతీ ఒక్కరికీ గుర్తుకు వచ్చేది పోగో. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన కథాంశాలకు, ధారావాహికలను చిన్నారులకు అత్యంత వినోదాత్మకంగా అందిస్తోంది పోగో. ఇప్పుడు మరో సరికొత్త జానపద కథాంశంతో సిద్ధమైంది. అదే జై జగన్నాథ్. ఈ మండు వేసవిలో ఈ సరికొత్త జానపద చిత్రరాజం చిన్నారులకు అద్భుతమైన వినోదాన్ని అందించనుంది. భారతీయ సంస్కృతిని, జానపద కథల నుంచి ప్రేరణగా తీసుకుని ఈ జై జగన్నాథ్‌ను రూపొందించారు. ఇది చిన్నారులకు మాత్రమే కాదు.. కుటుంబంలోని ప్రతీ ఒక్కరినీ అలరిస్తుంది. ఇప్పుడు ఈ జై జగన్నాథ్ హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ మరియు మలయాళం.. మొత్తం ఆరు భాషల్లో ప్రసారం కానుంది. మే 20, సోమవారం ఉదయం 9:30 గంటలకు జై జగన్నాథ్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. టూంజ్ మీడియా గ్రూప్, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ సహకారంతో ఈఎల్ఈ యానిమేషన్స్ ఈ జై జగన్నాథ్‌ను రూపొందించింది. 'జై జగన్నాథ్' అనేది దివ్య క్షేత్రం పూరీ జగన్నాథ్ యొక్క అద్భుతమైన కథల నుండి ప్రేరణ పొంది రూపొందించారు. ఈ ధారావాహిక జగన్నాథ్, బలరామ్ మధ్య ఉన్న మనోహరమైన స్నేహాన్ని వివరిస్తుంది. అందరికి ఎంతో ఇష్టమైన జగన్నాథుడు, అతనికి అత్యంత భక్కుడైన బలరామ్ యొక్క అభ్యాసాలు, సాహసాలను ప్రేక్షకులు చూసి ఆనందిస్తారు. అంతేకాకుండా జగన్నాథ్ యొక్క సంస్కృతి, ఆయన ఔదార్యం, ఔత్సల్యం ద్వారా మంత్రముగ్ధులై సరికొత్త ప్రపంచంలోకి వెళ్తారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృఎతిక వారసత్వాన్ని, ఆచార వ్యవహారాలను జానపద కథలను సరికొత్తగా చూసేందుకు అవకాశం ఏర్పడుతుంది.




### భారీ నష్టాల్లో సూచీలు

# 6 లక్షల కోట్లు ఆవిరి

## సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు నష్టం
## 22 వేల స్థాయిని కోల్పోయిన నిఫ్టీ




మంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతోంది. గురువారం సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు, మెప్పించని క్యూ4 ఫలితాలు వంటి మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత మదుపరుల అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్‌లో వెయ్యి పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 22 వేల స్థాయిని కోల్పోయింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.393 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 73,499.49 పాయింట్ల (క్రితం ముగింపు 73,466.39) వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,334.18 కనిష్ఠానికి చేరిన సూచీ.. చివరికి 1062.22 పాయింట్ల నష్టంతో 72,404.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345 పాయింట్లు కోల్పోయి 21,957 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.51గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టపోయాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర కాస్త పెరిగి 84.16 డాలర్లకు చేరింది.

**కారణాలు ఇవే..**

సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూఏర్తయిన వేళ పోలింగ్ సరళిపై మదుపరుల్లో ఒకింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం పూర్తిగా తలకిందులయ్యే అవకాశం లేనప్పటికీ.. ఊహించినట్లుగా ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్ అండ్ టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ షేర్లలో అమ్మకాల ఒత్తిడీ సూచీలను పడేశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు లేకపోవడం సూచీలకు మరో దెబ్బ.

దేశీయంగా వెలువడుతున్న క్యూ4 ఫలితాలూ మదుపరులను పెద్దగా మెప్పించడం లేదు. మరోవైపు సమీప భవిష్యత్‌లో మార్కెట్‌ను అంచనా వేయడానికి కొలమానంగా భావించే వోలటాలిటీ ఇండెక్స్ ఇండియా గురువారం మరింత పెరిగి 18 శాతానికి చేరింది. దీంతో మదుపరులు అమ్మకాలకు దిగినట్లు నిపుణులు చెబుతున్నారు.

## మంచిర్యాలలో బజాజ్ అలియర్‌జ్ జనరల్ ఇన్సూరెన్స్ సేవలు

మంచిర్యాల్: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తెలంగాణలోని మంచిర్యాలలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో నేషనల్ హెడ్ అమితేష్ ఆనంద్ మాట్లాడుతూ భారతదేశంలోని టైర్ 2, టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా తమ సంస్థ కార్యకలాపాలు విస్తరిస్తున్నామన్నారు. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో మంచిర్యాల్ ప్రజలకు జనరల్ ఇన్సూరెన్స్ కి సంబంధించి వినూత్న ప్రొడక్టులు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణలోని మంచిర్యాల్‌లో బెల్లంపల్లి చౌరాస్తా డోర్ నెంబరు -12-329, 2వ అంతస్తు, సుజుకి షోరూమ్ పైన ఈ నూతన కార్యాలయం అందుబాటులోకి తీసుకువచ్చామని. ఇన్సూరెన్స్ అవసరాలకు అక్కడ ప్రజలు పనివేళల్లో తమ కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

## జియో సినిమాలో అదిరిపోయే ఎంటర్ టైన్ మెంట్




అద్భుతమైన అంతర్జాతీయ కంటెంట్‌తో జియో సినిమా సంచలనాలు సృష్టిస్తోంది. జియో సినిమా అందిస్తున్న ఇంటర్నేషనల్ సిరీస్ లకు రోజురోజుకి అభిమానులు ఎక్కువ అవుతున్నారు. దీంతో అభిమానుల ఉత్సాహాన్ని గమనించిన జియో సినిమా ఈ వారంలో అద్భుతమైన కంటెంట్ ను అందించేందుకు సిద్ధంగా ఉంది. కంప్లీట్ డ్రామా అండ్ ఎమోషన్స్‌తో కూడిన ది రియల్ హౌస్‌వైవ్స్ ఆఫ్ న్యూజెర్సీతో మొదలుపెట్టి ప్రెట్టీ లిటిల్ లయర్స్: సమ్మర్ స్కూల్ లాంటి కామెడీ జోనర్ ను కూడా ప్రేక్షకుల కోసం సిద్ధం చేసింది. అంతేకాకుండా, ప్రేక్షకుల కోసం అమెరికన్ రొమాంటిక్ డ్రామా టర్టిల్స్ ఆల్ ది వే డౌన్ లాంటి రొమాంటిక్ ఎంటర్ టైనర్ ను కూడా అందిస్తుంది. దీంతోపాటు ఇన్వెస్టిగేటివ్ డ్రామా సిరీస్ అయినటువంటి మర్డర్ ఇన్ మాహిమ్ కూడా ప్రేక్షకులకు మరింత ఉత్కంఠను కలిగించేందుకు సిద్ధంగా ఉంది.

# ఐక్యూ జెడ్ 9ఎక్స్ మే 6న లాంచ్




న్యూఢిల్లీ 9: హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్ 9ఎక్స్ ను మే 16, 2024న భారత్ లో విడుదల చేయనుంది. అమెజాన్‌లో బెస్ట్ సెల్లర్ గుర్తింపు పొందిన ఐక్యూ జెడ్ 9, ఐక్యూ జెడ్ 7 ప్రో, ఐక్యూ జెడ్ 7 వంటి జెడ్ సిరీస్ స్మార్ట్ ఫోన్ల విజయం ఆధారంగా ఈ సిరీస్ మెరుగైన పనితీరు డిజైన్, కెమెరా సామర్థ్యాల ద్వారా స్థిరంగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఐక్యూ జెడ్ 9ఎక్స్ భారీ బ్యాటరీ ప్రత్యేకమైన డిజైన్, శక్తివంతమైన పనితీరుతో సెగ్మెంట్ తో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి వస్తోంది.స్నాప్ డ్రాగన్‌ఎ 6 జెన్ 1 మొబైల్ ప్లాట్ ఫామ్ తాజా 4 ఎన్ఎమ్ ప్రాసెస్ టెక్నాలజీతో పనిచేస్తుంది. ఇది బలమైన పనితీరు, చాలా తక్కువ విద్యుత్ వినియోగాన్ని అందిస్తుంది. 5.6 ఎల్+ కంటే ఎక్కువ యాంట్యూ బెంచ్ మార్క్ స్కోర్‌తో, ఐక్యూ జెడ్ 9ఎక్స్ సెగ్మెంట్ తో వేగవంతమైన ఫోన్లలో ఒకటిగా నిలుస్తుంది. 7.99 ఎంఎం అల్ట్రా స్లిమ్ డిజైన్‌లో ఉన్న 6000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీని ఒక్కసారి ఛార్జ్ చేస్తే వరుసగా రెండు రోజుల పాటు మీ రోజువారీ ఎంటర్ టైన్ మెంట్, అడ్వెంచర్స్ లో ముందుకు సాగడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. 44 వాట్ ఫ్లాష్ ఛార్జ్ మిమ్మల్ని క్షణాల్లో తిరిగి ఛార్జ్ చేస్తుంది. 30 నిమిషాల పాటు ఛార్జ్ చేస్తే 10 గంటల పాటు బింజ్ వాచింగ్ చేసుకోవచ్చు.

స్టైలిష్ ఫ్లాట్ ఫ్రేమ్‌తో ప్రీమియం టెక్చర్డ్ డిజైన్‌ను కలిగి ఉంది. ఇది తీసుకెళ్లడం సులభం, పట్టుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుంది. రాబోయే ఐక్యూ జెడ్ 9ఎక్స్ డైనమిక్ ఎనర్జీని సూచించే రెండు కలర్ టోర్నడో గ్రీన్, స్టార్మ్ గ్రే. వేరియంట్లలో వస్తుంది.

'మేక్ ఇన్ ఇండియా'కు ఐక్యూ నిబద్ధతను కొనసాగిస్తూ ఐక్యూ జెడ్ 9ఎక్స్ ను వివో గ్రేటర్ నోయిడా ప్లాంట్ లో తయారు చేయనున్నారు. అలాగే తన విలువైన కస్టమర్లకు ఇబ్బంది లేని ఆఫ్టర్-సేల్స్ సర్వీస్ అనుభవాన్ని అందించడానికి ఐక్యూ కస్టమర్లు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 670+ కంపెనీ యాజమాన్యంలోని ఏదైనా సేవా కేంద్రాలను సందర్శించవచ్చు.

# ఒక్క రోజులో 12 కొత్త డెంటల్ క్లినిక్స్‌ను ప్రారంభించిన క్లోవ్ డెంటల్



దేశవ్యాప్తంగా పేరుపొందిన అతిపెద్ద డెంటల్ చెయిన్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది క్లోవ్ డెంటల్. ఇప్పటికే ఎన్నో శాఖలు ద్వారా వినియోగదారులకు సేవలు అందిస్తోంది క్లోవ్ డెంటల్. గత 13 ఏళ్లుగా వినియోగదారులకు విశేషమైన సేవలు అందిస్తున్న క్లోవ్ డెంటల్... తాజాగా ఒకే ఒక్క రోజులో 12 కొత్త క్లినిక్స్ ఏర్పాటు చేసింది. మే 3, 2024న ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనిద్వారా దేశవ్యాప్తంగా 500 క్లినిక్స్ ఏర్పాటు చేయాలన్న క్లోవ్ డెంటల్ నిబద్ధతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశంలోనే కాకుండా ఆసియా ఖండంలో కూడా ప్రతీ ఒక్కరికి అందించాలన్న కృఎత నిశ్చయంతో పనిచేస్తుంది క్లోవ్ డెంటల్. విప్లవాత్మకంగా పద్ధతులు మరియు నాణ్యత, వినియోగదారుల నమ్మకంతో డెంటల్ రంగంలో సరికొత్త బెంచ్ మార్క్ లను ఏర్పాటు చేస్తోంది. ఈ మైలురాయిని సాధించిన తర్వాత, నోటి ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా దేశానికి సేవ చేసేందుకు తన నిబద్ధతను వునరుద్ఘాటించింది క్లోవ్ డెంటల్. డెంటల్ చికిత్సలో అత్యంత అంకితభావంతో పనిచేస్తున్న క్లోవ్ డెంటల్... పేషంట్లకు పారదర్శకమైన, నైతికమైన చికిత్సలను అందించేందుకు సదా సిద్ధంగా ఉంటుంది.

ఈ శుభ సందర్భంగా క్లోవ్ డెంటల్ వ్యవస్థాపకుడు, సీఈఓ అమరీందర్ సింగ్ గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... గత 13ఏళ్లుగా, దేశంలో దాదాపు 26 నగరాల్లో క్లినిక్‌లను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. దీనిద్వారా దంత సంరక్షణను కొత్త శిఖరాలకు మేము చేర్చామని భావిస్తున్నాము. ఇప్పుడు మా 500వ క్లినిక్ ని ఏర్పాటు చేయడం ద్వారా గ్లోబల్ స్టాండర్డ్స్‌కు కట్టుబడి నాణ్యమైన దంత సంరక్షణను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మరోసారి చాటి చెప్పినట్లు అయ్యింది. అంతేకాకుండా అత్యుత్తమ సాంకేతికత మరియు నిపుణులతో భారతదేశాన్ని ఈ విభాగంలో మరింత ముందు నిలపాలనే మా కృతనిశ్చయానికి ఇది నిదర్శనం అని అన్నారు ఆయన.

# భారతదేశంలో ప్రారంభమైన గూగుల్ వేలట్



గూగుల్ ఈరోజు భారతదేశంలో గూగుల్ వాలెట్ యాప్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ యాప్ రోజువారీ అవసరాలకు వేగవంతమైన, సురక్షితమైన యాక్సెస్‌ను అందిస్తుంది, బోర్డింగ్ పాస్లు, లాయల్టీ కార్డులు, సినిమా టిక్కెట్లు, మరిన్ని వంటి ముఖ్యమైన డిజిటల్ పత్రాలను సౌకర్యవంతంగా నిల్వ చేయడానికి, తిరిగి పొందేందుకు ప్రజలను అనుమతిస్తుంది. గూగుల్ వేలట్ గూగుల్ పేని పూర్తి చేస్తుంది, ఇది భారతదేశం అంతటా వినియోగదారుల చెల్లింపుల అవసరాలను అందించడం కొనసాగిస్తుంది.

గూగుల్ వేలట్ అనుభవాన్ని ప్రారంభించడానికి భారతదేశంలోని 20 అగ్ర బ్రాండ్లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది, ఇందులో పివిఆర్, ఐనోక్స్ ఎయిర్ ఇండియా ఇండిగో పైనీ ల్యాబ్స్ కోచి మెట్రో అభి బస్ తదితరాలు అందుబాటులో ఉంటాయి.

దేశవ్యాప్తంగా ఉన్న ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం కొత్త స్థాయి సౌకర్యాలను తీసుకురావడంలో ఈ లాంచ్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ,


ఆండ్రాయిడ్ జిఎం ఇండియా ఇంజినీరింగ్ లీడ్, ఆండ్రాయిడ్, రామ్ పాపట్ల మాట్లాడుతూ, భారతదేశంలో గూగుల్ వేలట్ రాక ఆండ్రాయిడ్ భారతదేశ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. , ప్రజల రోజువారీ జీవితాలను సులభతరం చేయడానికి వినూత్నమైన, అనుకూలమైన అనుభవాలను తీసుకురావడం. మీ రోజువారీ నిత్యావసరాలను సురక్షితంగా యాక్సెస్ చేయడంలో, నిర్వహించడంలో మీకు సహాయపడే సమగ్ర పరిష్కారాన్ని అందించడానికి భారతదేశంలోని అనేక అగ్ర బ్రాండ్లతో భాగస్వామిగా ఉండటానికి మేము సంతోషిస్తున్నాము. బోర్డింగ్ పాస్ల నుండి లాయల్టీ కార్డ్ల వరకు మరియు ఈవెంట్ టిక్కెట్ల నుండి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ పాస్‌ల వరకు - మీకు అవసరమైనప్పుడు అవి ఉంటాయి అన్నారు.

# 'బి హూ యు ఆర్' లాంచ్ చేసిన ఓక్లీ - హిట్ మ్యాన్ రోహిత్ శర్మ



నెక్స్ట్ జనరేషన్ అథ్లెట్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన సరికొత్త క్యాంపెయిన్ 'బి హూ యు ఆర్' తర్వాతి చాప్టర్ ని సంయుక్తంగా లాంచ్ చేసిన ఓక్లీ మరియు హిట్ మ్యాన్ రోహిత్ శర్మస్పోర్ట్స్ పర్ఫార్మెన్స్ ఐ వేర్‌లో గ్లోబల్ లీడర్‌గా ఉన్న బ్రాండ్ ఓక్లీ. ఇప్పటికే ఎంతో అద్భుతమైన స్పోర్ట్స్ ఐవేర్‌ను రూపొందిస్తున్న ఓక్లీ ఇప్పుడు తాజా గా తన యొక్క లేటెస్ట్ చాప్టర్ మరియు ఎంతో ప్రేరణతో కూడిన 'బి హూ యు ఆర్' క్యాంపెయిన్ ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ ను ఇండియన్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రారంభించారు. ఇండియన్ క్రికెట్ టీమ్‌కు నాలుగోసారి ప్రపంచ కప్ అందించేందుకు సిద్ధమవుతున్న రోహిత్ శర్మకు ఇవే మా శుభాభినందనలు. ఓక్లీతో రోహిత్ శర్మ యొక్క 5 ఏళ్ల అనుబంధాన్నిసూచిస్తుంది ఈ సరికొత్త క్యాంపెయిన్ సూచిస్తుంది. అథ్లెట్లు అత్యున్నత స్థాయిలో ఆడటానికి మరియు వారి నిజమైన, ప్రామాణికమైన వ్యక్తిగా ఉండటానికి మద్దతు ఇవ్వడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది.ఈ సరికొత్త ప్రకటన అథ్లెట్ ప్రయాణం యొక్క ప్రామాణికత, అభిరుచి మరియు స్వీయ-నమ్మకాన్ని నిరూపిస్తుంది. ఇక క్యాంపెయిన్ విషయానికి వస్తే.. ఓక్లీ తరపున రోహిత్ శర్మ తన కథనాన్ని వివరిస్తాడు.తన కెరీర్‌లో అత్యున్నత స్థానంలో ఉన్న "హిట్ మాన్"తో ప్రకటన ప్రారంభమవుతుంది, భవిష్యత్తులో అథ్లెట్లు తమ ఇన్నర్ వాయిస్ ని విశ్వసించేలా మరియు అందరికి స్ఫూర్తిని అందించేలా ఉంటుంది. అంతేకాకుండా కొన్ని కఠినమైన నిర్ణయాలను తీసుకున్నప్పుడు వాటిని ఆచరణలో పెట్టే ముందుకు నడిపించేలా ప్రోత్సహిస్తుంది. ఈ క్యాంపెయిన్‌లో రోహిత్ ఉండడం ద్వారా, ప్రకటన అనేక దృశ్యాలను మరియు కోణాలను వివరిస్తుంది. రోహిత్ క్రీడాకారులను వారి లక్ష్యాలను సాధించేలా ప్రేరేపిస్తున్నాడు. ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడం మరియు భారతదేశంలో క్రీడలు మరియు చురుకైన జీవనశైలిని ఉన్నతీకరించడానికి ఓక్లే లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా భారతదేశంలో అథ్లెట్స్ మరింతగా రాణించాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్న ఓక్లీ మిషన్‌లో ఇది అంతర్భాగం."రోహిత్ శర్మతో ఓక్లీ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మా 'బి హూ యు ఆర్' ప్రచారానికి సంబంధించిన తాజా అధ్యాయాన్ని ఆవిష్కరించినందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. ఓక్లీ మానవ సంబంధాలను మరింత ప్రాధాన్యతను ఇస్తుంది. అలాగే క్రీడల వైపు కూడా. ప్రతీ ఒక్కరి జీవితంలో ఈ రెండూ హైలైట్ అవ్వాలని ఓక్లీ బలంగా నమ్ముతుంది. అథ్లెట్ యొక్క ప్రతిభపై మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు నాయకుడిగా మరియు సానుకూల రోల్ మోడల్‌గా వారి పాత్రపై కూడా దృష్టి సారించాలి అని అన్నారు ఓక్లీ ఇండియా సీనియర్ బ్రాండ్ బిజినెస్ మేనేజర్ సాహిల్ జాండియాల్.ఈ సందర్భగా క్యాంపెయిన్ గురించి ఇండియన్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. "ఈ "బి హు యు ఆర్" క్యాంపెయిన్ ద్వారా మేము రాబోయే తరాల క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపాలని అనుకుం టున్నాము. తద్వారా వాళ్లు తమ యొక్క శక్తిని నమ్ముకుని వారి సామర్థ్యానికి మరింత మెరుగులు పెట్టుకుని తమ తమ విభాగంగా అద్భుతంగా రాణించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇంకా చెప్పాలంటే నేను ఎలా సాధించానో వారు కూడా అలాగే సాధించాలని, తాము కన్న కలలు నెర వేర్చుకోవాలని కోరుకుం టున్నాను. ఓక్లీతో జతకట్టడం ద్వారా, నేను నా తర్వాతి తరానికి గెలుపు ఒక్కటే అంతిమం కాదని చెప్తున్నాను. ఆ గెలుపు అనేది ఎలా ఉండాలంటే మనం ఏ భూభాగం లో నైనా, ఏ రంగంలోనైనా మరియు ఏ క్రీడలోనైనా స్వశక్తిని నమ్ముకుని గెలిచి భావి తరాలకు ఆదర్శం గా ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు ఆయన.లేటెస్ట్ క్యాంపెయిన్‌లో రోహిత్ శర్మ బ్రాండ్ యొక్క కొత్తగా రూపొందించిన గ్లాసెస్ - స్ఫేరా మరియు బిస్ఫేరాను లాంచ్ చేశారు. ఈ రెండు గ్లాసెస్ క్రీడల్లోల పోటీపడే వారి కోసం ప్రత్యేకంగా తయారు చేయబడింది, రాబోయే ఒలింపిక్స్ 2024లో ప్రకటన చేయడానికి రెండు గ్లాసెస్స సెట్ చేయబడ్డాయి. అథ్లెట్ల కఠినమైన అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఈ గ్లాసెస్... ఓక్లీ యొక్క విభిన్న స్పోర్ట్స్ లైనప్‌లోని ఉత్తమ అంశాలను ఒకచోట చేర్చాయి. ఓక్లీ యొక్క అత్యంత నాణ్యత కలిగిన ఈ గ్లాసెస్ ధరించినప్పుడు.. అసలు బరువులేని, కళ్లపై చాలా లైట్ గా ఉండే అనుభూతిని అందిస్తాయి.

## సోమయ్య విద్యావిహార్
# ప్రవేశ పరీక్ష




అకడమిక్ ఎక్సలెన్స్‌కు పేరుగాంచిన సోమయ్య విద్యావిహార్ విశ్వవిద్యాలయం ప్రస్తుతం బిబిఏ, బిడెస్ ప్రోడక్ట్ డిజైన్ బి ఏ మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం, బిఎస్సీ ఐటి బిఎస్సీ కంప్యూటర్ సైన్స్, బిఎస్సీ డేటా సైన్స్, బిఎస్సీ ఎకనామిక్స్ వంటి అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. సోమయ్య విద్యావిహార్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష బిఎస్సీ ద్వారా బిఎస్సీ సైకాలజీ,బిఎస్సీ క్రీడలు వ్యాయామ శాస్త్రం. ఏదైనా స్ట్రీమ్‌లోని విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమాలు విద్యార్థులను విజయవంతమైన కెరీర్కు సిద్ధం చేయడానికి రూపొందించబడ్డాయి. భావి అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అదనంగా, వివిధ ఇంజనీరింగ్ విభాగాలలోబిటెక్ ప్రోగ్రామ్ల కోసం దరఖాస్తులు తెరవబడ్డాయి. బిటెక్ ప్రోగ్రామ్‌లకు అర్హత జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్లే దా మహారాష్ట్ర స్టేట్ ఇంజినీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఎంహెచ్‌టి-సెట్ స్కోర్లపై ఆధారపడి ఉంటుంది బిటెక్ ప్రోగ్రామ్ల కోసం దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించవచ్చు. ఎస్వియువిటి, ఆన్‌లైన్ ప్రొక్టార్డ్ పరీక్ష, 2024-2025 విద్యా సంవత్సరంలో 3 సెషన్లలో నిర్వహించబడుతుంది. మొదటి సెషన్ ముగిసిన తర్వాత, యూనివర్సిటీ వరుసగా మే 19, 2024, జూన్ 9, 2024న షెడ్యూల్ చేయబడిన తదుపరి రెండు సెషన్ల కోసం దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. పరీక్షా సమయాలు ఉదయం 10 నుండి రాత్ర 11 గంటల వరకు ఉంటాయి. అభ్యర్థులు తమ సౌలభ్యం మేరకు ఈ సెషన్లలో దేనినైనా ఎంచుకోవచ్చు.

## లెబోన్ ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ ట్రేడింగ్

ప్రతిష్టాత్మక పీపల్ కంపెనీ యొక్క తాజా ఆవిష్కరణ అయినటువంటిలెమనాన్.. తాజాగా ఫ్యూచర్స్ మరియు ఆప్షన్ ట్రేడింగ్ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా ఈ ప్లాట్ ఫామ్ లో జీరో ట్రేడింగ్ పద్ధతిని కూడా అనుసరిస్తోంది. అన్నింటికి మించి యూజర్ సెంట్రిక్ డిజైన్ మరియు యాప్ ఇంటర్ఫేస్ మీ వ్యాపార అనుభవాన్ని మరింత సులభతరంగా మారుస్తుంది. కేవలం నాలుగు క్లిక్లలో లైవ్ ట్రేడింగ్ చార్ట్ ల సహాయంతో ట్రేడ్లను అమలు చేయడానికి వ్యాపారులకు అధికారం కల్పిస్తుంది లెమనాన్ ఈ సందర్భంగా లెమనాన్బిజినెస్ హెడ్ శ్రీ దేవం సర్ధానా గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ..., "ఈ మధ్య కాలంలో భారత స్టాక్ మార్కెట్ గణనీయమైన పెరుగుదలను సాధించింది. దీనికి కారణం భారతదేశం యొక్క స్థిరమైన ఆర్థిక వృద్ధి, మెరుగైన రిస్క్ మేనేజ్మెంట్ పద్ధతులు మరియు బలమైన ఆర్థిక వ్యవస్థ. అన్నింటికి మించి పెట్టుబడిదారులకు అన్వేషించడానికి అనేక అవకాశాలను అందించడం కూడా మరోక కారణం. ఈ మార్పుని గమనించి, మా వినియోగదారుల కోసం ట్రేడింగ్ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సందర్భంగా మార్కెట్ సామర్థ్యాన్ని ఉపయోగించుకునేలా వారికి అధికారం కల్పిస్తాము అని అన్నారు ఆయన.

## మాస్టర్ చెఫ్ ఇండియా మిస్టరీ బాక్స్ ఛాలెంజ్



మాస్టర్చెఫ్ ఇండియా తెలుగు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మిస్టరీ బాక్స్ ఛాలెంజ్ను ఆవిష్కరించినందున అద్భుతమైన అనుభవం కోసం సిద్ధంగా ఉండండి! పాక నైపుణ్యం యొక్క ఈ ఉత్సాహభరితమైన పరీక్షలో, హోమ్ కుక్లు మొత్తం ఛాలెంజ్ కోసం కేవలం 25 ఎంఎల్ నీటిని మాత్రమే కలిగి ఉండే రహస్యమైన పెట్టెను అందుకుం టారు. అయితే ఇక్కడ, ఒక ట్విస్ట్ ఉంది! పోటీదారులు గ్యాస్ మరియు విద్యుత్ వినియోగంపై పరిమితులను ఎదుర్కొంటారు, ఈ వనరులను వినియోగించుకోవడానికి పరిమిత విరామాలు అనుమతించబడతాయి. ఈ సవాలుతో కూడిన పరిమితులలో, మా ఔత్సాహిక చెఫ్లు న్యాయమూర్తుల అంగిలిని ఆకర్షించే ఏకైక మాస్టర్చెఫ్-విలువైన వంటకాన్ని సృష్టించడం ద్వారా వారి సృజనాత్మకత మరియు పాక నైపుణ్యాన్ని ప్రదర్శించాలి. ఇది నూతనత్వం మరియు వనరులకు ప్రాధాన్యతనిచ్చే సర్వోన్నతమైన పాక ప్రదర్శన.వంటగది వేడెక్కుతున్నప్పుడు, సవాలుకు సిద్ధంగా ఉన్నప్పుడు చూస్తూ ఉండండి, మాస్టర్చెఫ్ ఇండియా తెలుగులో గ్యాస్ట్రోనమిక్ ఎక్సలెన్స్ యొక్క సరిహద్దులను మన ముందుకు తీసుకువస్తుంది! సోనీ లివ్లో మాత్రమే ప్రసారం కానున్న మాస్టర్చెఫ్ ఇండియా తెలుగును ప్రతి సోమవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 1 గంటకు వీక్షించండి.

### తిరుపతిలో జావా యెజ్డీ
# మెగా సర్వీస్ క్యాంపు

తిరుపతి : జావా యెజ్డీ మోటర్సైకిల్స్ తమ అత్యంత విజయవంతమైన మెగా సర్వీస్ క్యాంప్ను ఆంధ్రప్రదేశ్లోని తిరుపతికి తీసుకువస్తోంది. ఈ కార్యక్రమం తిరుపతిలో మే 10 నుండి మే 11 వరకు జరుగుతుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని 2019 మరియు 2020 మోడల్ల జావా మోటర్సైకిల్ యజమానులకు ప్రత్యేకంగా సేవలను అందించనున్నారు. ఈ సేవా శిబిరం తిరుపతిలో జోష్ మోటో - 100 సెంట్స్ , సర్వే . నం. 76/2, వార్తా పత్రిక కార్యాలయం ఎదురుగా మరియు నారాయణాద్రి హాస్పిటల్ ఎదురుగా, రేణిగుంట రోడ్, తిరుపతి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి , తిరుపతి సబ్ రెజిన్ వద్ద నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో భాగంగా, 2019-2020 జావా మోటర్సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీకి మరియు ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు. జావా యెజ్డీ మోటర్సైకిళ్ల యజమానులు తమ వాహనాల సర్వీసింగ్ కోసం సమీప బ్రాండ్ డీలర్షిప్లో తమ స్లాట్ ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

# శంకరమ్మ కుటుంబ త్యాగం కాంగ్రెస్ మరవదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో, అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు.



# కులగణన చేస్తాం

- పేదల లిస్ట్ తీసి ఒక్కో మహిళ ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తాం
- కులాల లెక్కలు తీస్తే ఎవరు ఎంతమందో తేలుతుంది
- దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తాం
- రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయి
- పంద్రాగస్ట్‌లోగా తెలంగాణలో రుణమాఫీ చేస్తాం
- నర్సాపూర్ జన జాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో కులగణన చేస్తే ఎవరు ఎంతమంది ఉన్నారో తేలుతుందని... ఆ తర్వాత పేదలను ఎంపిక చేసి ఒక్కో కుటుంబం నుంచి ఒక్కో మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. నర్సాపూర్‌లో కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తుందని హామీ ఇచ్చారు. వివిధ వర్గాలు ఎంతనో తేలితే... అప్పుడు అసలైన రాజకీయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. తాము దేశంలోని పేదలందరి జాబితాను తయారు చేస్తామని... ప్రతి పేద కుటుంబం నుంచి ఓ మహిళను ఎంచుకొని... ఆ మహిళకు ఏడాదికి రూ.1 లక్ష జమ చేస్తామన్నారు. అంటే నెలకు రూ.8500 వస్తాయన్నారు. దీంతో పేదల జీవితాలు మారిపోతాయని పేర్కొన్నారు. ఈ పథకంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ జంప్ అవుతుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోదీ ఈ పదేళ్లలో ఎంత అయితే కోటీశ్వరులకు ఇచ్చారో తాము అంతేమొత్తాన్ని పేదలకు పంచుతామని తెలిపారు. రాజ్యాంగం వల్లే పేదలకు హక్కులు దక్కాయన్నారు. స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని, బయటపారేస్తామని అంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగానికి ముందు దేశంలో పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా ఉండేదన్నారు. దేశంలో వెనుకబడిన వర్గాలు, దళితుల హక్కులను రాజ్యాంగం రక్షిస్తోందని పేర్కొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని... మరెవరినీ రాజ్యాంగాన్ని రద్దు చేయనీయదని హామీ ఇచ్చారు. మీకు దక్కిన హక్కు రాజ్యాంగం వల్ల వచ్చిందనని సభకు వచ్చినవారిని ఉద్దేశించి అన్నారు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ రాజ్యాంగం ద్వారా వచ్చినవే అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థను పెంచి పోషిస్తున్నారన్నారు. రిజర్వేషన్లను తొలగించేందుకు మోదీ ప్రైవేటైజేషన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కేవలం 2 శాతం ఉన్న వాళ్ల చేతిలో సంపద ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని విమానాశ్రయాలను, పోర్టులను అదానీపరం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటే మేం 50 శాతానికి పైగా పెంచుతామని చెబుతున్నామన్నారు. తన పదేళ్ల కాలంలో మోదీ 25 మందిని ట్రిలియనీర్లుగా తయారు చేశారన్నారు. మోదీ దేశంలోని యువతను నిరుద్యోగులుగా మార్చారని ఆరోపించారు. అదానీ కోసం పెద్ద నోట్ల రద్దు చేశారన్నారు. నరేంద్ర మోదీ రైతులను వేధించారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే మొదట చేసే పని రైతు రుణమాఫీ అని హామీ ఇచ్చారు. తెలంగాణలో పంద్రాగస్ట్‌లోగా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ మీ కోసం ప్రభుత్వం పని చేస్తోందని... ఢిల్లీలో తాను సైనికుడిలా పని చేస్తానన్నారు. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణాన్ని తెరవడానికే తాము వచ్చామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# యోగి పర్యటనలో బుల్డోజర్ల బ్రేక్‌డ్యాన్స్



ఫరూఖాబాద్: రాజకీయ నాయకుల ప్రచారాల్లో కార్యకర్తలు డ్యాన్సు వేయడాన్ని మనం తరచూ చూస్తూనే ఉంటాం. కానీ, ఇటీవల యూపీలో మాత్రం ఓ ర్యాలీలో బుల్డోజర్లు డ్యాన్సేశాయి. ఈ ఘటన రాష్ట్రంలోని ఫరూఖాబాద్ లోక్సభ స్థానం అలీగంజ్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ర్యాలీలో చోటు చేసుకొంది. స్థానిక డావ్ ఇంటర్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన సభలో యోగి నిన్న ప్రసంగించారు. ఆయన వేదిక వద్దకు రావడానికి ముందే డజన్ల కొద్దీ బుల్డోజర్లను అక్కడికి తీసుకువచ్చారు. ఆ తర్వాత మ్యూజిక్కు అనుగుణంగా.. ఆపరేటర్లు అటూ ఇటూ తిప్పుతూ బుల్డోజర్లతో విన్యాసాలు చేయించారు. కొందరు కార్యకర్తలు వాటిపైకి ఎక్కి నినాదాలు చేశారు. వీటిని 360 డిగ్రీల కోణంలో తిప్పారు. ఇంజిన్కు ఒక్కసారిగా యాక్సిలిరేషన్ ఇచ్చి బ్రేకులు వేయడం వంటివి చేశారు. ఒక దశలో వేదికపై ప్రసంగాల కంటే ప్రజలు ఈ బుల్డోజర్ల పైనే ఆసక్తి చూపడం మొదలుపెట్టారు.

ఈ విషయాన్ని గమనించిన స్థానిక ఎమ్మెల్యే సత్యపాల్ సింగ్ రాథోడ్ స్పందించారు. ఆపరేటర్లు తక్షణమే వాటిని ఆపాలని కోరారు. అయినా, వారు వినకుండా కొనసాగించారు. దీంతో ఆయన వారిపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగితే చెడ్డపేరు వస్తుందని మందలించారు.

ఆ తర్వాత సీఎం యోగి వేదిక వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమినల్స్, దేశ వ్యతిరేక శక్తులతో డీల్ చేయడానికి ఈ యంత్రాలను విభిన్నమైన పద్ధతిలో వాడుతున్నాం. కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీ మన రక్షణకు తూట్లు పొడుస్తున్నాయి. ప్రతి ఒక్కరి జేబులను దోచుకోవడానికి వారు జట్టుకట్టారు. రామమందిరాన్ని వ్యతిరేకించే కూటమి అది అని పేర్కొన్నారు.



# తెలంగాణలో 10 సీట్లు గెలుస్తాం

- దేశ అభివృద్ధికి కుటుంబ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు
- కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు..కానీ మోడీ చెప్పింది చేస్తారు
- తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది
- మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచాం
- మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తాం
- యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 2024 ఎన్నికలు రాహుల్ గాంధీకి, ప్రధాని మోదీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రి యాదాద్రి భువనగిరిలోని బహిరంగ సభలో ప్రసంగించిన క్రమంలో ఈ మేరకు పేర్కొన్నారు. అంతేకాదు ఇవి కుటుంబ అభివృద్ధి, దేశ అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. తెలంగాణలో బీజేపీ 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలిచింది. కానీ ఈసారి 10 సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లు గెలిచామని, మిగిలిన దశల్లో మొత్తం 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ కులాలు, తెగల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అమిత్ షా చెప్పారు. ఈ నేపథ్యంలో బీజేపీకి రాష్ట్రంలో పది సీట్లు ఇస్తే ముస్లింల రిజర్వేషన్ తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని అన్నారు. అంతేకాదు రాష్ట్రంలో రాహుల్ బాబా ఇచ్చిన రుణమాఫీ హామీ ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ వాగ్దానాలు ఎప్పటికీ అమలు చేయదని, కానీ ప్రధాని మోదీ చెప్పింది తప్పక అమలు చేస్తారని హో మంత్రి పేర్కొన్నారు.

అంతేకాదు ఇప్పటికే వాగ్దానం చేసినట్లుగానే ప్రధాని మోదీ రామ మందిర నిర్మాణం చేయించి చూపించారని అమిత్ షా గుర్తు చేశారు. ఖర్గే చెప్పినట్టుగా రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌కు ఏమి సంబంధమని ఎద్దేవా చేశారు. ఆర్టికల్ 370ని తొలగించి కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం ఎగరేలా చేశామని షా అన్నారు. మోదీ ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి వాటిని రూపుమాపి మావోయిస్టు సిద్ధాంతాలు లేకుండా చేస్తున్నారని హోంమంత్రి పేర్కొన్నారు. అసలు తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓవైసీని నిలువరించగలవా అని షా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏబీసీ అనే పదాలకు కొత్త అర్థాలు చెప్పారు. ఏ అంటే అసదుద్దీన్, బీ అంటే బీఆర్ఎస్, సీ అంటే కాంగ్రెస్ అని అమిత్ షా వెల్లడించారు. ఈ పార్టీలు గతంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కూడా నిర్వహించలేదని హోం మంత్రి ప్రస్తావించారు. ఇలాంటి పార్టీలను ప్రజలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు.

## దేవుడు గుడిలో ఉండాలి

# భక్తి గుండెల్లో ఉండాలి



- ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళను ఆ దేవుడు కూడా క్షమించడు
- రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ ఎన్నికల సమయంలోనే బీజేపీకి గుర్తుకు వస్తాయి
- మోడీ పదేళ్ల పాలనలో ఇచ్చింది గాడిద గుడ్డు
- నర్సాపూర్ జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 'దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్లలాగా (మీరు)... రాముడినో, హనుమంతుడినో వాడుకుంటున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడని చెప్పి బీజేపీవాళ్లకు చెబుతున్నా' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాల పండుగలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. మన తాతలు, తండ్రులు ఈ పండుగలు చేయలేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ వయస్సు మీద పడిందని... ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ప్రజలు ఆయనకు బండకేసి కొట్టారని, తిరస్కరించారని... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదన్నారు. మెదక్ నుంచి నీలం మధును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మధును గెలిపిస్తే మెదక్ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో మోదీ మనకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని ఎద్దేవా చేశారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించి... ప్రధాని అయ్యారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. బీహెచ్ఈఎల్, ఇతర పరిశ్రమలు వచ్చినట్లు తెలిపారు. గత పాతికేళ్లుగా మెదక్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్, బీజేపీ చేతిలో నలిగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ కోసం భూములు గుంజుకున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, వెంకట్రామిరెడ్డిలు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కరీంనగర్ నుంచి వెంకట్రామిరెడ్డిని తీసుకువచ్చి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారన్నారు.

## దేశంలో ఇండియా కూటమి అధికారం

- రాహుల్ ప్రధాని కావడం ఖాయం
- టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ హవా, ఇండియా కూటమికి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ పెరుగుతుందని పీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా కూక నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల ఆదరణ చూసి రాబోయే రోజుల్లో ఇండియా కూటమి కచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గాలి బాలాజీ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పండి రమేష్ ఆదేశానుసారం కెపిహెచ్బి కాలనీ లోని 9వ ఫేస్, ఎస్ ఎస్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలు ముందు ఉంచే ప్రయత్నం చేశారు. రాహుల్ గాంధీని, మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు బచ్చు మల్లీ వరబాబ్జి, పి ఆర్ నాయుడు, రాజేష్, సుబ్బు, వనజ, సంధ్య, వీణ, సరోజ, వరలక్ష్మి, రేణుక, లతారాణి, శోభ, దుర్గా పాల్గొన్నారు.

# చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం

- రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న మెగాస్టార్



భారత గణతంత్ర దినోత్సవం వేళ దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల ప్రదానోత్సవం రెండో విడత కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. దిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవితో పాటు ప్రఖ్యాత నృత్యకారిణి, సీనియర్ నటీమణి వైజయంతిమాల బాలి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారం అందుకోగా.. సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి దివంగత ఎం.ఫాతిమా బీవీ, హోర్ముస్జీ ఎన్.కామా పద్మభూషణ్ అవార్డులను అందుకున్నారు.

ఢిల్లీ: నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న నటుడు మెగాస్టార్ చిరంజీవి. సినీ పరిశ్రమకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం రాష్ట్రపతి భవన్లో జరిగిన పద్మ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా చిరంజీవి పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్, ఉపాసనతో పాటు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొత్తం 132 పద్మ పురస్కారాలను ప్రకటించగా.. వీటిలో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. ఏప్రిల్ 22న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు సగం మందికి పురస్కారాలు ప్రదానం చేసిన రాష్ట్రపతి.. మిగతా వారికి గురువారం సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో పాటు పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇంధనం కటకట..!

- రఫా ఆస్పత్రులపై డబ్ల్యూహెచ్‌వో ఆందోళన
- వైద్య కార్యకలాపాల నిర్వహణకు 3 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు



గాజా : దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ దాడి చేయడం ఖాయమన్న సంకేతాలు వెలువడుతున్నాయి. దాదావు 13- 14 లక్షల మంది పాలస్తీనియన్లు తలదాచుకుంటున్న ఈ ప్రాంతంపై దాడి చేస్తే భారీ మానవ సంక్షోభం తప్పదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తంచేసింది. దక్షిణ గాజాలో వైద్య కార్యకలాపాల నిర్వహణ కోసం కేవలం మూడు రోజులకు సరిపడా మాత్రమే ఇంధన నిల్వలు ఉన్నట్లు తెలిపింది. ఇంధనం కొరత కారణంగా రఫాలో మిగిలి ఉన్న మూడు ఆస్పత్రుల్లో ఇప్పటికే ఒకటి మూత పడినట్లు చెప్పింది. మరోవైపు ఉత్తర గాజా పూర్తి కరవు స్థితిలో ఉందని ఐరాస పేర్కొంది.

బైడెన్ అంటే హమాస్కు ప్రేమ..

ఇజ్రాయెల్కు సరఫరా చేయాల్సిన ఆయుధాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. అగ్రరాజ్యం అధ్యక్షుడు జో బైడెన్ తాజాగా ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నాం. ఐరన్ డోమ్ రాకెట్ ఇంటర్సెప్టర్లు, ఇతర ఆయుధాలను సరఫరా చేస్తాం. అయితే.. రఫాపై దాడుల విషయంలో మాత్రం ఆయుధాలు, ఫిరంగి గుండ్లను సరఫరా చేయబోం అని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బైడెన్ తెలిపారు. ఆయుధాల నిలిపివేత వ్యవహారంపై ఇజ్రాయెల్ జాతీయ భద్రత వ్యవహారాల శాఖ మంత్రి ఇటామర్ బెన్ గ్విర్ స్పందిస్తూ.. బైడెన్ అంటే హమాస్కు ప్రేమ అని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలకు కాలం చెల్లింది : మాజీ మంత్రి సబిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయిదు నెలల్లోనే ప్రజలకు సినిమా చూపిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. గురువారం సరూర్‌నగర్‌లోని ఏఎస్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్‌లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ మరోమారు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైనదన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని గుర్తించిన ప్రజలు మే 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతపెట్టనున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలకు కాలం చెల్లిందన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించారని, ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్వామిగౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో సరూర్‌నగర్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్‌కుమార్, ఇంటూరి అంకిరెడ్డి, సుశీలరెడ్డి, యువజన విభాగం మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దర్పలి అశోక్, ప్రజాసమస్యల పరిష్కార సమితి అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆర్. గోపాల్, రమేష్‌గౌడ్, నరేష్ గౌడ్, కేశవరెడ్డి, ఇస్మాయిల్, జహీర్, సలీం, ఉషాగౌడ్, ప్రత్యూష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, శృతి, సాలెమ్మ, వసంత, శ్వేత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి నా గురించి మాట్లాడే అర్హత ఉందా?



మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓ పరాన్న జీవి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కోమటిరెడ్డికి తన గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. నా ఆస్తులు, కోమటి రెడ్డి ఆస్తుల లెక్కలు తీయండి. ఎవరి ఆస్తులు ఎలా పెరిగాయో తెలుస్తుంది అని అన్నారు. రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలు అని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక పరిస్థితి తెలియకుండా హామీలు ఇవ్వడం మోసమే అని చెప్పుకొచ్చారు. గతంలో కంటే తమ ఓట్లు పెరుగుతున్నాయన్నారు. జానారెడ్డి బీఆర్ఎస్ నేతల ఇండ్లకు వెళ్లి కండువా కప్పుతున్నారన్నారు. బిల్లులు ఇవ్వమని బెదిరించి పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత శాన్ పిట్రాడోవి పిచ్చి మాటలని కొట్టిపారేశారు రాజకీయం కోసమే మోదీ ఆయన మాటలు పట్టించుకుంటున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లో సగం మంది అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి వెళ్ళిన వారే అని.. అంటే తాము బలంగా ఉన్నట్టే కదా? అని అన్నారు. ఎంత పెద్ద వర్షం వచ్చినా తాము రెండు గంటల్లో విద్యుత్ పునరుద్ధరించామని చెప్పుకొచ్చారు.

## మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయం : ఈటల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో మరోసారి నరేంద్రమోదీయే ప్రధాని అవుతారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజేనగర్‌లోని మహాబోధి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తమిళుల ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడారు. మోదీ హయాంలో దేశంలో మోడరన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో పేదల కోసం 12 కోట్ల టాయిలెట్లు కట్టించారన్నారు. జీఎస్టీని అమలు చేసిన గొప్ప నాయకుడు మోదీ అని ఆయన కొనియాడారు. దేశంలో టెర్రరిజంను అణచివేసి శాంతి నెలకొల్పిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాదాపు ఐదు వందల ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానంలోకి తెచ్చిన ఘనత మోదీకి చెందుతుందని ఈటల చెప్పారు. దేశం సుస్థిరంగా ఉండాలన్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలన్నా దేశంలో బీజేపీతోనే సాధ్యమన్నారు. అల్వాల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్లు నిర్మాణం, పేదల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి అభివృద్ధికోసం అనునిత్యం పాటుపడతానని, ఎల్లప్పుడు అందరికీ అందుబాటులో ఉంటానని, ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఈటల ఓటర్లను కోరారు.

## మోడీతో పోరాటం రాహుల్‌గాంధీ వల్ల కాదు

- హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని యత్నం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీ ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. అలా జరిగితే చిన్న పనుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని, అభివృద్ధి ఆగిపోతుందని అన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి గులామ్‌గిరీ చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, అగ్రవర్ణాల్లో పేదల రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోంది. రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీతో పోరాడే పరిస్థితి కాంగ్రెస్‌కు లేదు. కొన్ని చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వాలను కాషాయ పార్టీ పడగొట్టింది. కేసీఆర్ ప్రభుత్వాన్ని కూడా పడగొట్టాలని చూశారు. మా ఎమ్మెల్యేలను కొనేందుకు యత్నించారు. తెలంగాణలో వారి ఆటలు సాగలేదు. రాష్ట్రాల్లో ప్రాంతీయ శక్తులు బలంగా ఉండాలి. ఆరు నెలల్లో బీఆర్ఎస్ తెలంగాణ రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తుంది. మోదీతో పోరాటం రాహుల్‌గాంధీ వల్ల కాదు అని కేటీఆర్ విమర్శించారు.



# ఓరుగల్లు వీరులెవ్వరో?

ఓరుగల్లు క్షేత్రం రాజకీయ చైతన్యానికి కేంద్ర బిందువు. ఉద్యమాల గడ్డ.. పోరాటాల ఖిల్లా. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన నేల. పీవీ నర్సింహారావు వంటి రాజకీయ ఉద్ధండుణ్ని పార్లమెంటుకు పంపించిన ప్రాంతం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించిన వరంగల్ లోక్సభ నియోజకవర్గం.. ఇప్పుడు ముక్కోణపు పోటీకి వేదికైంది. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులూ తొలిసారి పార్లమెంటు బరిలో నిలవడంతో ఓరుగల్లులో ఆసక్తికర పోరు సాగుతోంది. పైగా బీఆర్ఎస్ అభ్యర్థితోపాటు కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కూడా గులాబీ పార్టీ నుంచి ఆయా పార్టీలోకి వెళ్లినవారే కావడంతో ఇక్కడ ఎన్నిక ప్రాధాన్యం సంతరించుకుంది.

నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపికైన డాక్టర్ కడియం కావ్య తొలిసారిగా ఎన్నికల్లో పోటీకి దిగుతున్నారు. రాజకీయాలకు ఆమె కొత్త అయినా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారసురాలిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఇక బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్కు గత రెండు పర్యాయాలు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవం ఉంది. 2014, 2018లో బీఆర్ఎస్ తరఫున వర్ధన్నపేట ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల బీజేపీలో చేరి ఎంపీగా పోటీ చేస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్కుమార్ హనుమకొండ జడ్పీ చైర్మన్గా వ్యవహరిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులూ స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రచారం చేస్తున్నారు



## సిఎం రేవంత్‌కు ప్రతిష్ఠాత్మకం

వరంగల్ లోక్సభ స్థానం కాంగ్రెస్కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్సే గెలుచుకుంది. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్లో చేరారు. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ తప్పక గెలవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీంతో వ్యూహాత్మకంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకే కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. ఈ స్థానం నుంచి 36 ఏళ్ల తరువాత తొలిసారిగా మహిళా అభ్యర్థిని బరిలోకి దించింది. ఇక్కడి నుంచి 1984లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ టి.కల్పనాదేవి ఎంపీగా విజయం సాధించారు. ఆ తరువాత 1998లో ఆమె కాంగ్రెస్లో చేరి ఆ పార్టీ తరఫున పోటీ చేశారు. కానీ, టీడీపీ అభ్యర్థి చందులాల్ చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళకు వరంగల్ లోక్సభ టికెట్ కేటాయించలేదు. మళ్లీ ఇప్పుడు డాక్టర్ కావ్యకు టికెట్ ఇచ్చింది. కాగా, వరంగల్ సీటుపై సీఎం రేవంతడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే వరంగల్ నగరంలో అండర్ డ్రెయినేజీతో పాటు వరంగల్లో ఎయిర్పోర్టును, మెగా టెక్స్టైల్ పార్కును అభివృద్ధి చేస్తామని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలోకి నేతల వలసలతో మరింత బలపడ్డామని కాంగ్రెస్ అంచనా వేస్తోంది.

## 40 ఏళ్ల తరువాత బీజేపీ ఆశలు



బీజేపీ తెలంగాణలో గెలుస్తామని అంచనా వేస్తున్న సీట్లలో వరంగల్ ఒకటిగా చెప్పుకొంటున్నారు. 1984లో ఇక్కడి (హనుమకొండ) నుంచి చందుపట్ల జంగారెడ్డి గెలిచాక.. మళ్లీ ఏ ఎన్నికల్లోనూ బీజేపీ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. 40 ఏళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు బీజేపీకి గెలుపు ఆశలు చిగురించాయి. కాగా, తనను గెలిపిస్తే.. వరంగల్ నగరానికి ఎయిర్పోర్టును నెలరోజుల్లో తీసుకువస్తానని, నగరంలో అండర్ డ్రెయినేజీకి, ఐటీ పార్కులు, స్మార్ట్ సిటీ, హెరిటేజ్ సిటీగా అభివృద్ధి చేయటంతో పాటు మెగా టెక్స్టైల్ పార్కుకు నిధులు తీసుకువస్తానని, భూపాలపల్లికి రైల్వేలైన్ ఏర్పాటు చేయిస్తాననే హామీలిస్తూ అరూరి రమేశ్ ప్రజల్లోకి వెళుతున్నారు.

## పట్టు సడలకుండా బీఆర్ఎస్ వ్యూహం



తెలంగాణ ఉద్యమ సమయం నుంచి వరంగల్ ప్రజలు బీఆర్ఎస్కు అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవగా, ఆ తరువాత 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపొందారు. అనంతరం 2015 ఉప ఎన్నికలు, 2019 ఎన్నికల్లో పసునూరి దయాకర్ బీఆర్ఎస్ తరఫున గెలిచారు. దీంతో బీఆర్ఎస్ ఇక్కడ హ్యాట్రిక్ కొట్టింది. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడాక.. కీలక నేతలు పార్టీని వీడటం, అభ్యర్థిగా ప్రకటించిన కడియం కావ్య కూడా కాంగ్రెస్లో చేరడంతో గులాబీ శ్రేణులు అయోమయానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో పార్టీ పట్టు సడలకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్కుమార్ను బీఆర్ఎస్ అభ్యర్థిగా నిలిపారు. నాలుగోసారి కూడా గులాబీ జెండా ఎగురవేస్తామనే ధీమాతో ఉన్నారు.



# కరీంనగర్ ఖిల్లా ఎవరి సొంతం ?

తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది. చైతన్యానికి ప్రత్యేకంగా ఉండే కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ లో పోటీ రసవత్తరంగా మారింది ఒకవైపు సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారతీయ జనతా పార్టీ ప్రయత్నిస్తుంది. మరోవైపు తెలంగాణ సెంటిమెంట్ తో కరీంనగర్ ను గెలుపొందాలని భారత రాష్ట్ర సమితి ఆశిస్తోంది. అధికారంలోకి వచ్చిన ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచి కరీంనగర్ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా కైవసం చేసుకోవాలని యోచిస్తోది. ప్రధాన రాజకీయ పార్టీలు ఎవరికి ఏమి తక్కువ లేదన్నట్టుగా పోటీలో ఎవరికి వారు దూకుడు పెంచడంతో కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ గెలువు ఓటములు ప్రతిష్టాత్మకంగా మారిందని చెప్పవచ్చు



## బండి తీవ్ర ప్రయత్నం

కరీంనగర్ పార్లమెంటు సెగ్మెంట్ నుండి పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన స్థానాన్ని తిరిగి గెలిపించుకొని జాతీయ నాయకులకు బహుమతిగా ఇవ్వాలన్న ఉత్సాహంతో ముందుకు దూసుకెళ్తున్నారు. బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలుపొందిన తర్వాత బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా జాతీయ నాయకత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన పదవిని తొలగించినప్పటికీ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం బండి సంజయ్ కుమార్ కు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించింది. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పోటీ చేయడానికి మరోసారి అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ ను నిర్ణయించింది. దీంతో బండి సంజయ్ కుమార్ గత 45 రోజులుగా కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ లో ప్రచారాన్ని ముమ్మరం చేసి దూసుకెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన నిధులతో పాటు కేసీఆర్ కేసీఆర్ కుటుంబం పైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పైన ఎక్కుపెట్టిన బాణంలా విమర్శనాస్త్రాలు సంధిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

## సెంటిమెంట్ రగిలిస్తున్న బిఆర్ఎస్



తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూధిన కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని భారత రాష్ట్ర సమితి యోచిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రారంభించిన తర్వాత టిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి రెండు లక్షల మెజారిటీతో గెలుపొందారు. అయితే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నీ కూడా ఇబ్బందులు పెట్టిన గడ్డ కరీంనగర్ అని చెప్పవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ కు ఆజ్యం పోసిన కరీంనగర్ ను ఉద్యమకారులు తెలంగాణ వురిటిగడ్డ అని సంబోధిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ ఖాతాలోనే ఉండేది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ చేతిలో టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పరాజయం పాలయ్యారు. అయితే పోయిన చోటనే వెతుక్కోవాలని భారత రాష్ట్ర సమితి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనైనా కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ ను తమ ఖాతాలో చేర్చుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తుంది. ఇందులో భాగంగా భారత రాష్ట్ర సమితి తరవున ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ట్రబుల్ షూటర్ గా పేరొందన ఎమ్మెల్యే టి. హరీష్ రావు లు కరీంనగర్ పై ప్రత్యేక దృష్టి సారించారు.

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా దూకుడుగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ ఎంపీగా వ్యవహరించిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పొన్నం ప్రభాకర్ సూచన మేరకు వ్యభిచాల రాఘవేందర్ రావును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో గెలుపే లక్ష్యంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పలుసార్లు జరిగిన బహిరంగ సభలో పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ అని కాంగ్రెస్ ప్రభుత్వంలో కరీంనగర్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో చెబుతున్నారు. అంతేగాక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 5 లక్షల నుండి 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, రెండువందల యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం, అర్హులకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకారం లాంటి పథకాలు అమలు చేశామని కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**

## ఓడలో ఒలింపిక్ జ్యోతి.. మురిసిన ఫ్రాన్స్



అభిమానుల కోలాహలం, కట్టుదిట్టమైన భద్రత మధ్య ఒలింపిక్ జ్యోతి ఆతిథ్య దేశం అయిన ఫ్రాన్స్కు చేరుకుంది. 1896లో తొలిసారి ఉపయోగించిన మూడు వరుసల తెరచాపలతో కూడిన పురాతన ఓడలో మధ్యధరా సముద్రంలో 12 రోజుల పాటు ప్రయాణించి ఫ్రాన్స్లో ఒలింపిక్ జ్యోతి వెలుగులు నింపింది. బెలెమ్గా పేరు గాంచిన ఈ ప్రసిద్ధ ఓడ ఏథెన్స్ నుంచి ఒలింపిక్ జ్యోతితో ప్రయాణాన్ని ప్రారంభించి సౌత్ ఫ్రెంచ్ నగరమైన మార్సెకు బుధవారం చేరుకుంది.

ఒలింపిక్ జ్యోతి రాకతో ఆతిథ్య దేశమైన ఫ్రాన్స్లో సంబరాలు మిన్నంటాయి. వేలాది పడవల పరేడ్ మధ్య బెలెమ్.. మార్సె తీరాన్ని చేరుకుంది. ఈ పురాతన ఓడరేవులో అథ్లెటిక్ ట్రాక్లా రూపొందించిన వేదిక దగ్గర ఈ ఒలింపిక్ ఓడ ఆగింది. ఒలింపిక్ టార్చ్ను చూసేందుకు పెద్ద సంఖ్యలో జనాలు రావడంతో ఓడరేవు పరిసిర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేశారు.మార్సెలో గురువారం ఈ జ్యోతి యాత్ర ప్రారంభమై ఫ్రాన్స్ మొత్తం ప్రయాణించి పోటీలకు వేదికైన పారిస్కు చేరుకుంటుంది. ఫ్రాన్స్లో ఒలింపిక్ టార్చ్ను ముందుగా స్విమ్మర్ ఫ్లోరెంట్ మనాడో పట్టుకోనున్నాడు. అతను నాలుగు ఒలింపిక్ మెడల్స్ గెలిచాడు. జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు పారిస్ వేదికగా ఒలింపిక్స్ పోటీలు జరగనున్నాయి.

పారిస్ ఒలింపిక్స్ ఈసారి అభిమానులు అలరించనున్నాయి. ఈ సారి బ్రేక్ డ్యాన్స్ క్రీడను కూడా ఒలింపిక్స్లో చేర్చారు. డీజే మ్యూజిక్ వినిపిస్తుంటే చిత్రమైన డ్యాన్స్ చేస్తారు. చేతులు కింద పెట్టి కాళ్లు పైకి లేపి సంగీతానికి తగ్గట్లు ఒంటిని రకరకాలుగా వంచడం.. మధ్యలో నిశ్చలంగా ఉండటం వంటి విన్యాసాలు చేస్తారు.

# ముంబై కథ ముగిసింది..

## ప్లేఆఫ్స్ రేసులో ఇతర జట్ల అవకాశాలు




- లక్నోపై హైదరాబాద్ భారీ విజయంతో ముంబై అధికారికంగా టోర్నీ నుంచి ఔట్
- ఈ ఐపీఎల్ సీజన్ లీగ్ దశలో ఇంకా మిగిలి ఉన్న మ్యాచులు పదమూడే
- కానీ ఇప్పటివరకు ఏ జట్టు కూడా అధికారికంగా ప్లేఆఫ్స్కు అర్హత సాధించని వైనం

ఐపీఎల్ 17వ సీజన్ లీగ్ దశ రసవత్తరంగా కొనసాగుతోంది. లీగ్ దశ చివరికి రావడంతో ఏ జట్టు ప్లేఆఫ్స్ కు వెళ్తుంది? ఏ జట్టు ఇంటికి వెళ్తుంది? అనే టెన్షన్ క్రికెట్ అభిమానులకు పట్టుకుంది. ఇక ఈసారి ఐపీఎల్లో బౌలర్ల కంటే బ్యాటర్లు మాత్రం చెలరేగిపోతున్నారు. దీంతో మ్యాచులన్నీ దాదావుగా ఏకపక్షంగా కొనసాగుతున్నాయి. అయితే, ఈ సీజన్ లీగ్ దశలో ఇంకా 13 మ్యాచులే మిగిలి ఉన్నాయి. కానీ ఇప్పటివరకు ఏ జట్టు కూడా అధికారికంగా ప్లేఆఫ్స్ కు అర్హత సాధించలేదు.

కాగా, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) పై సన్రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్హెచ్) విజయం సాధించడంతో ముంబై ఇండియన్స్ (ఎంఐ) అధికారికంగా టోర్నీ నుంచి వైదొలిగినట్లైంది. ముంబై ఇప్పటివరకు 12 మ్యాచుల్లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి 8 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. దీంతో ఆ జట్టుకు ముందంజ వేసే అవకాశాలు ఇక లేవనే చెప్పాలి. దీంతో ఈ సీజన్లో ఎలిమినేట్ అయిన తొలి జట్టుగా ముంబై నిలిచింది. కాగా, హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఈసారి ఘోర ప్రదర్శనతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది.

ఇక ప్రస్తుతం చెరో 12 పాయింట్లతో కొనసాగుతున్న లక్నో, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఓ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్లో ఎవరు గెలిచినా కూడా ఆ పాయింట్లు 14 అవుతాయి. ఒకవేళ అది రద్దైనా కూడా 13 పాయింట్లతో ఎంఐ కన్నా మెరుగైన స్థితిలో ఆ రెండు జట్లు ఉంటాయి. ఇక మిగతా తొమ్మిది జట్లు కూడా ప్లేఆఫ్స్ రేసులోనే ఉన్నాయి.అయితే, 11 మ్యాచుల్లో ఎనిమిదేసి విజయాలు, 16 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో ఉన్న కోల్కతా నైట్రైడర్స్ (కేకేఆర్), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) ప్లేఆఫ్స్ చేరడం దాదావు ఖాయం. ఇంకొక్క విజయం సాధిస్తే ఈ రెండు జట్లు ఎలాంటి సమీకరణాలతో అవసరం లేకుండా నేరుగా ప్లేఆఫ్స్ చేరతాయి.ఇక లక్నోపై నిన్నటి మ్యాచ్లో భారీ విజయంతో నెట్ రనట్ను పెంచుకున్న సన్రైజర్స్ కూడా ప్లేఆఫ్స్ రేసుకు మరింత చేరువైంది. ఇప్పటివరకు 12 మ్యాచులు ఆడి ఏడు విజయాలతో మూడో స్థానంలో ఉన్న సన్ రైజర్స్ మరో మ్యాచులో గెలిస్తే మరింత ముందుకు వెళ్తుంది. పైగా తన చివరి రెండు మ్యాచులను (గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్) సొంత మైదానంలోనే ఆడనుంది. ఇది ఆ జట్టుకు బాగా కలిసొచ్చే అంశం. సో.. ఎస్ఆర్హెచ్ ప్లేఆఫ్స్ వెళ్లేందుకు అవకాశం ఉంది.

### కోహ్లి అత్యుత్తమ బ్యాటర్..
## మరో వరల్డ్ కప్ ట్రోఫీకి అర్హుడు




టీ20 ప్రపంచకప్ 2024కి ముందు విరాట్ కోహ్లీపై భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ప్రశంసలు కురిపించాడు. విరాట్ను ఈ తరంలోనే అత్యుత్తమ బ్యాటర్ అని పేర్కొన్నాడు. గత వరల్డ్కప్ ఎడిషన్లలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన కోహ్లీ.. మరో టీ20 ప్రపంచ కప్పు గెలుచుకోవడానికి అన్ని విధాల అర్హుడని తెలిపాడు. కాగా, విరాట్ ఈ ఏడాది 6వ టీ20 ప్రపంచకప్ ఆడనున్నాడు. 2012లో టీ20 ప్రపంచ కప్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి టోర్నమెంట్ చరిత్రలో (1,141 పరుగులు) అత్యధిక రన్స్ స్కోరర్గా కొనసాగుతున్నాడు.

కోహ్లీపై యువరాజ్ ప్రశంసల జల్లు..!

ఐసీసీ ఇంటర్వ్యూలో మాట్లాడిన యువీ.. రన్ మెషీన్ విరాట్ కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ పరుగుల దాహం తీరేది కాదు. 35 ఏళ్ల అతడు మరో టీ20 వరల్డ్ కప్ గెలిచే వరకు ఆగడు. సందర్భాన్ని బట్టి తన బ్యాటింగ్ శైలిని మార్చుకునే కోహ్లీ అద్భుతమైన ఛేజింగ్ మాస్టర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆస్ట్రేలియా వంటి పెద్ద జట్లపై ఎల్లప్పుడూ తన వీరోచితమైన ఛేజింగ్ ఇన్నింగ్స్తో అదరగొట్టడం అతని స్టైల్ అని యువరాజ్ చెప్పుకొచ్చాడు.

ఇంకా యువీ మాట్లాడుతూ.. ఈ జనరేషన్లో అన్ని ఫార్మాట్లలో కోహ్లీ అత్యుత్తమ బ్యాటర్. అతను అన్ని రికార్డులను బ్రేక్ చేశాడు. రన్ మెషీన్ ఖాతాలో ఓ వరల్డ్ కప్ ఉంది. కచ్చితంగా అతను దానితో సంతృప్తి చెందడు. మరో ప్రపంచ కప్ ట్రోఫీకి ఛేజింగ్ మాస్టర్ వందకు వందశాతం అర్హుడు. అతను తన ఆటను బాగా అర్థం చేసుకున్నాడు. ఎలాంటి పరిస్థితుల్లో ఎలా బ్యాటింగ్ చేయాలో అతనికి బాగా తెలుసు. ఏ బౌలర్లపై దాడి చేయాలి, ఏ బౌలర్లపై సింగిల్స్ తీయాలి, ఒత్తిడిని ఎదుర్కొనేందుకు తన ఆటను ఎప్పుడు మార్చాలో బాగా తెలుసు. అతను చివరి వరకు క్రీజులో ఉంటే భారత్కు విజయం దక్కుతుంది. అందుకే విరాట్ గొప్ప ఛేజింగ్ మాస్టర్ అని నేను భావిస్తున్నా అని యువీ పేర్కొన్నాడు.

## హార్దిక్‌తో తిలక్ వర్మ గొడవ




ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ కథ ముగిసింది. అయిదు సార్లు ఛాంపియన్గా నిలిచిన ముంబై అధికారికంగా ఎలిమినేట్ అయ్యింది. 12 మ్యాచ్లో కేవలం నాలుగు విజయాలే సాధించి ఎనిమిది పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచింది. మిగిలిన రెండు మ్యాచ్లో గెలిచినా తదుపరి దశకు చేరుకోవడానికి ఆ జట్టుకు అవకాశం లేకపోవడంతో ప్లేఆఫ్స్ రేసు నుంచి ముంబై నిష్క్రమించింది.

అయితే ముంబై ఇండియన్స్ ఎలిమినేట్ అయిన వేళ.. ఆ జట్టు గురించి జాతీయ మీడియాలో సంచలన కథనాలు వస్తున్నాయి. ముంబై జట్టులో అంతర్గత విభేదాలు ముదురుతున్నాయని, ముంబై ఇండియన్స్ ముక్కలైందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జాతీయ మీడియా వెల్లడించిన సమాచారం ప్రకారం.. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యను నియమిస్తూ ముంబై ఇండియన్స్ తీసుకున్న కెప్టెన్సీ మార్పు నిర్ణయం బ్యాక్ ఫైర్ అయ్యింది. సీజన్ ఆరంభం నుంచే ఆటగాళ్లు అసంతృప్తితో బరిలోకి దిగారు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్తో మ్యాచ్ ముగిసిన అనంతరం హార్దిక్ చేసిన వ్యాఖ్యలు బహిరంగ గొడవలకు ఆజ్యం పోశాయి. ఓటమికి తిలక్ వర్మను బాధ్యుడిని చేస్తూ నయా కెప్టెన్ పేర్కొనడం ముంబై డ్రెస్సింగ్ రూమ్లో ప్రకంపనలు సృష్టించాయి.

అయితే ఆ మ్యాచ్లో గొప్పగా పోరాడింది తెలుగు కుర్రాడు తిలక్ వర్మనే. 32 బంతుల్లో తిలక్ 63 పరుగులు చేశాడు. కానీ అంతిమంగా ముంబై విజయం సాధించలేకపోయింది. ఓటమి గురించి హార్దిక్ మాట్లాడుతూ అక్షర్ పటేల్ బౌలింగ్లో తిలక్ దూకుడుగా ఆడాల్సిందనే, అదే తమ జట్టు కొంపముంచిదని విమర్శించాడు. దీనిపై జట్టులో చర్చలు జోరుగా సాగాయి.

తిలక్ వర్మకు మద్దతుగా రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్లు అండగా నిలిచారు. అనంతరం ఈ ముగ్గురు స్టార్లు విరామ సమయాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకున్నారు. హార్దిక్ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, టీమే మేనేజ్మెంట్, కోచింగ్ స్టాఫ్తో వ్యక్తిగతంగా తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారని జాతీయ మీడియా పేర్కొంది. మరోవైపు విమర్శలపై తిలక్ వర్మ స్పందించిన సమయంలో హార్దిక్తో వాగ్వాదం కూడా చోటు చేసుకుందని ప్రచారం సాగుతోంది.

## కేఎల్ రాహుల్ సంచలన నిర్ణయం

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ను ఆ ఫ్రాంఛైజీ యజమాని సంజీవ్ గోయెంకా దారుణంగా అవమానించిన విషయం తెలిసిందే. సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో పరాజయం అనంతరం మైదానంలోనే రాహుల్పై సంజీవ్ విరుచుకుపడ్డాడు. రాహుల్తో ఆవేశంగా మాట్లాడాడు. మరోవైపు కేఎల్ రాహుల్ మాత్రం మౌనంగా నిలబడిపోయాడు.

అసలేం జరిగిందంటే.. ఉప్పల్ వేదికగా నిన్న జరిగిన మ్యాచ్లో లక్నో 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 165 పరుగులు చేసింది. ఆయుష్ బదోనీ (55★; 30 బంతుల్లో, 94) టాప్ స్కోరర్. కేఎల్ రాహుల్ (29; 33 బంతుల్లో, 14, 16) స్లో ఇన్నింగ్స్ ఆడాడు.అనంతరం ఛేదనకు దిగిన ఎస్ఆర్హెచ్ ఓపెనర్లు విధ్వంసం సృష్టించారు. ట్రావిస్ హెడ్ (89★; 30 బంతుల్లో, 84, 86), అభిషేక్ శర్మ (75★; 28 బంతుల్లో, 84, 66) చెలరేగి 9.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు.

తమ జట్టు ఘోర పరాజయం చవిచూడటంతో లక్నో ఫ్రాంఛైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా ఆవేశాన్ని ఆపుకోలేకపోయాడు. జట్టు సారథి కేఎల్ రాహుల్పై బహిరంగంగానే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ సంఘటన తీవ్ర చర్చనీయాశంగా మారింది. కెప్టెన్తో అమర్యాదగా ప్రవర్తించడమేంటని లక్నో ఫ్రాంఛైజీపై నెట్టింట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్కు మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

మరోవైపు ఈ సంఘటనతో కేఎల్ రాహుల్ సంచనల నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. గత రెండు సీజన్లలో జట్టును ప్లేఆఫ్స్ చేర్చిన విషయాన్ని మరిచి, ఓ పరాజయం గురించి అమర్యాదగా యజమాని ప్రవర్తించిన తీరుపై రాహుల్ చాలా బాధపడ్డాడని తెలుస్తోంది. దీంతో ఈ సీజన్ ముగిసిన అనంతరం లక్నో ఫ్రాంఛైజీకి రాహుల్ గుడ్బై పలకనున్నట్లు సమాచారం.

కాగా, నెట్టింట కేఎల్ రాహుల్ పాత వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. తన సొంత రాష్ట్ర టీమ్ అయిన ఆర్సీబీ తరపున తనకి మరోసారి ఆడాలని ఉందని రాహుల్ దానిలో పేర్కొన్నాడు. దీంతో బెంగళూరు టీమ్లోకి రాహుల్ వెళ్లాలని పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు డుప్లెసిస్ తర్వాత నయా కెప్టెన్ కోసం వెతుకుతున్న బెంగళూరు ఫ్రాంఛైజీకి కేఎల్ రాహుల్ పర్ఫెక్ట్గా సరిపోతాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## గదిలో జరగాల్సింది.. కెమెరాల ముందు చేయడం ఏంటి?: గ్రేమ్ స్మిత్



లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా తీరుపై సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, కామెంటేటర్ గ్రేమ్ స్మిత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తమ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ పట్ల గోయెంకా వ్యవహరించిన తీరును తప్పుబట్టాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో బుధవారం జరిగిన మ్యాచ్లొ 10 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ చిత్తయ్యింది.

ముందుగా బ్యాటింగ్లో తడబడిన లక్నో సూపర్ జెయింట్స్.. అనంతరం బౌలింగ్లో తేలిపోయింది. 166 పరుగుల లక్ష్యాన్ని సన్రైజర్స్ హైదరాబాద్ 9.4 ఓవర్లలోనే ఛేధించింది. ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ విధ్వంకర బ్యాటింగ్తో ఆకాశమే హద్దుగా చెలరేగారు. అయితే ఈ ఘోర పరాజయంతో లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు.

ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్కు హాజరైన అతను.. ఈ ఓటమిని తట్టుకోలేకపోయాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం కేఎల్ రాహుల్తో సంజీవ్ గోయెంకా సీరియస్గా చర్చించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్టాపిక్గా మారింది. ముఖ్యంగా ఈ ఓటమికి కెప్టెన్ కేఎల్ రాహుల్ను బాధ్యుడిని చేస్తూ గోయెంకా క్లాస్ పీకినట్లు ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది.

మ్యాచ్ పరిస్థితిని కేఎల్ రాహుల్ వివరించే ప్రయత్నం చేసినా సంజీవ్ గోయెంకా వినిపించుకోలేదు. కోపంతో ఊగిపోయారు. వారి మధ్య జరిగిన సంభాషణపై స్పష్టత లేనప్పటికీ సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ సమయంలో కామెంటేటర్గా ఉన్న గ్రేమ్ స్మిత్.. సంజీవ్ గోయెంకా తీరును తప్పుబట్టాడు. గదిలో చేయాల్సిన పనిని, కెమెరాల ముందు చేయడం ఏంటని ప్రశ్నించారు.'తమ జట్టు విజయం కోసం పరితపించిన ఓనర్ ఆవేదన ఇది. తమ జట్టు పేలవ ప్రదర్శనతో ఘోర పరాజయంపాలైంది. దాంతో అతనిలో భావోద్వేగాలు రేగాయి. అయితే ఇలాంటి సంభాషణలు గదిలో చేయాల్సింది. అక్కడ చుట్టూ కెమెరాలు ఉన్నాయి. వారు ఏది కూడా మిస్ చేశారు. కేఎల్ రాహుల్ మీడియా సమావేశం నిర్వహించి తమ ఓనర్తో ఏం మాట్లాడారో చెప్పాలి.'అని స్మిత్ చెప్పుకొచ్చాడు.ఇక సంజీవ్ గోయెంకా తీరుపై ఆర్సీబీ మాజీ కోచ్ మైక్ హెస్సేన్ అసహనం వ్యక్తం చేశాడు. ఏం సంభాషణ జరిగిందో అనేదానిపై క్లారిటీ లేకున్నా.. రాహుల్పై ఆగ్రహం వ్యక్తం చేశాడనే విషయం అర్థమవుతుందని తెలిపాడు.

## అందుకే మాక్స్‌వెల్‌పై వేటు : డుప్లెసిస్



ఐపీఎల్-2024లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ధర్మశాల వేదికా పంజాబ్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. ఇరు జట్లకు ఇది డూ ఆర్ డై మ్యాచ్. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిందే. ఈ పోరులో ఓడిన జట్టు ఈ సీజన్లో ఎలిమినేట్ అయిన రెండో టీమ్గా నిలుస్తుంది. ఇప్పటికే ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స రేసు నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే.కాగా, ఈ సీజన్లో పంజాబ్, ఆర్సీబీ 11 మ్యాచ్లు ఆడగా, చెరో ఎనిమిది పాయింట్లు సాధించాయి. నెట్ రన్ రేటు మెరుగ్గా ఉంటంతో బెంగళూరు ఏడో స్థానంలో, పంజాబ్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఓవరాల్లో ఐపీఎల్లో ఇప్పటివరకు పంజాబ్-బెంగళూరు 32 సార్లు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్ 17 సార్లు, ఆర్సీబీ 15 సార్లు విజయం సాధించాయి.

పిచ్ ఎలా ఉంది?

పంజాబ్-సీఎస్కే మ్యాచ్లో వాడిన వికెట్నే ఈసారి కూడా వాడుతున్నారు. అయితే గత మ్యాచ్లో మోస్తారు స్కోర్లే నమోదయ్యాయి. కానీ ఆ ఆట మధ్యాహ్నం ప్రారంభమైంది. రాత్ర వేళలో సాగే మ్యాచ్లో ఇక్కడ తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు 195. పిచ్ బ్యాటింగ్కు అనుకూలిస్తోంది. అలాగే స్పిన్నర్లు ఈ వికెట్పై ప్రధాన పాత్ర పోషిస్తారు.కాగా, టాస్ గెలిచిన అనంతరం పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్ కరన్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. కొత్త బంతితో వికెట్లు సాధించి ఆర్సీబీ ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నామని కరన్ తెలిపాడు. గత మ్యాచ్లో ఇక్కడ ఛేజింగ్లో ఓడిపోయామని, అయితే ఛేదన పెద్ద విషయం కాదని మళ్లీ అదే నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నాడు. రబాడ స్థానంలో లివింగ్స్టన్ వచ్చాడని చెప్పాడు.

మరోవైపు ఆర్సీబీ కెప్టెన్ మాక్స్వెల్ మాట్లాడుతూ.. పాయింట్స్ టేబుల్పై దృష్టి పెట్టట్లదని చెప్పాడు. సాధ్యమైనంత పోరాటం చేస్తామని అన్నాడు. గత మ్యాచ్లో గొప్పగా రాణించామని తెలిపాడు. లాకీ ఫెర్గూసన్ తుది జట్టులోకి తీసుకు వస్తున్నామని, ఈ కారణంగా మాక్స్వెల్ను తప్పించామని డుప్లెసిస్ వివరించాడు.

## సంజీవ్ గోయెంకా.. సీఎస్కే ఓనర్స్‌ను చూసి నేర్చుకో! ఫ్యాన్స్ ఫైర్!



లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ పట్ల గోయెంకా వ్యవహరించిన తీరును తప్పుబడుతున్నారు. దాంతో అతని పేరు సోషల్ మీడియా వేదికగా మారుమోగుతోంది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో బుధవారం జరిగిన మ్యాచ్ 10 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ చిత్తయ్యింది.

ముందుగా బ్యాటింగ్లో తడబడిన లక్నో సూపర్ జెయింట్స్.. అనంతరం బౌలింగ్లో తేలిపోయింది. 166 పరుగుల లక్ష్యాన్ని సన్రైజర్స్ హైదరాబాద్ 9.4 ఓవర్లలోనే ఛేధించింది. ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ విధ్వంకర బ్యాటింగ్తో ఆకాశమే హద్దుగా చెలరేగారు. అయితే ఈ ఘోర పరాజయంతో లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకా తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు.

రాహుల్పై అరిచిన గోయెంకా..

ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్కు హాజరైన అతను.. ఈ ఓటమిని తట్టుకోలేకపోయాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం కేఎల్ రాహుల్తో సంజీవ్ గోయెంకా సీరియస్గా చర్చించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్టాపిక్గా మారింది. ముఖ్యంగా ఈ ఓటమికి కెప్టెన్ కేఎల్ రాహుల్ను బాధ్యుడిని చేస్తూ గోయెంకా క్లాస్ పీకినట్లు ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది.

మ్యాచ్ పరిస్థితిని కేఎల్ రాహుల్ వివరించే ప్రయత్నం చేసినా సంజీవ్ గోయెంకా వినిపించుకోలేదు. కోపంతో ఊగిపోయారు. వారి మధ్య జరిగిన సంభాషణపై స్పష్టత లేనప్పటికీ సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనతో కేఎల్ రాహుల్ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పిస్తారనే చర్చ జోరుగా సాగుతోంది.

ధోనీకి ఘోర అవమానం..

గతంలో రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్ కెప్టెన్గా ఉన్న ధోనీ పట్ల కూడా గోయెంకా ఇలానే ప్రవర్తించాడు. ధోనీని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి తీవ్రంగా అవమానించాడు. ఈ క్రమంలోనే గోయెంకా తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆటగాళ్ల పట్ల ఎలా ఉండాలో సీఎస్కే ఓనర్ను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.

సీఎస్కే మేనేజ్మెంట్ గురించి మొయిన్ అలీ మాట్లాడిన ఓ వీడియోను షేర్ చేస్తూ సంజీవ్ గోయెంకాపై విమర్శలు గుప్పిస్తున్నారు.'చెన్నై జట్టులోకి వచ్చి నేను మూడేళ్లు అయ్యింది. ఈ మూడేళ్లలో టీమ్ ఓనర్ను ఒకేసారి కలిసాను. అది కూడా మూడో ఏడాదే. సీఎస్కే జట్టులో ఎలాంటి సమస్య లేదు. మేం బాగా ఆడకపోయినా ఓనర్స్ ఎలాంటి ప్రశ్నలు అడగరు.ఈ సీజన్లో రాణించకపోవతే వచ్చే ఏడాది మెరుగైన ప్రదర్శన చేసేలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. ఏనాడు కూడా ఏ ఆటగాడిని ఇబ్బంది పెట్టలేదు. ఆటగాళ్లందరినీ ఒక కుటుంబంలా చూస్తారు.'అని మొయిన్ అలీ ఆ వీడియోలో చెప్పుకొచ్చాడు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
10 మే 2024
cinema@suryaa.com
సూర్య సినిమా



# తండేల్ నుంచి సాయి పల్లవి బర్త్ డే స్పెషల్

నాగ చైతన్య, సాయి పల్లవిల జోడి ఇంతకు ముందు 'లవ్ స్టోరీ'తో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తండేల్' లో వారి అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, కెమిస్ట్రీతో మనల్ని అలరించబోతున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో అత్యంత భారీ బడ్జెట్‌తో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సాయి పల్లవి పుట్టినరోజు. నిన్న ఒక అందమైన పోస్టర్‌ను విడుదల చేసిన మేకర్స్ ఈ రోజు ఒక ప్రత్యేకమైన పుట్టినరోజు వీడియోను విడుదల చేశారు. వీడియో ప్రారంభంలో సాయి పల్లవి మునుపటి సినిమాల్లోని ఐకానిక్ పాత్రలను ప్రజెంట్ చేస్తోంది. ఆ తర్వాత ఆమెను తండేల్ బుజ్జి తల్లి (సత్య)గా పరిచయం చేశారు. సాయి పల్లవి అద్భుతమైన నటి. ఆమె ఏడ్చినప్పుడు మనల్ని ఏడిపించి, నవ్వితే మన ముఖాల్లో చిరునవ్వు తెప్పించే పెర్ఫార్మర్. వీడియోలో పిల్లలతో సరదాగా సమయం గడపడం, వారితో ఆడుకోవడం ఆమెలోని మంచి హ్యూమన్ బీయింగ్‌ని సూచిస్తున్నాయి. వీడియో చివరిలో నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య ఒక అందమైన సన్నివేశాన్ని చూపుతుంది. గొప్ప నటిగానే కాకుండా గ్రేట్ హ్యూమన్ బీయింగ్‌గా ఉండే సరికొత్త సాయి పల్లవిని ఈ పుట్టినరోజు స్పెషల్ వీడియో మనకు పరిచయం చేస్తోంది. సాయి పల్లవి ప్రెజెన్స్ సినిమాకు హ్యూజ్ మైలేజ్ ఇస్తుంది.

చై, సాయిపల్లవి జోడి మరో సారి తెరపై మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వంలో 'తండేల్' అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇవ్వబోతోంది. ప్రేమకథే కాకుండా ఈ సినిమాలో చాలా అంశాలు ఉన్నాయి.




## విజయ్‌దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ కాంబోలో ఎనౌన్స్‌మెంట్



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14 అనౌన్స్ అయ్యింది. ఇవాళ విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్ ను ప్రకటించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. వీడీ 14 అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. బీటలు వారిన పంట పొలాల్లో రాతిపై చెక్కిన వీరుడి విగ్రహం ఉంది. దాని మీద ది లెజెండ్ ఆఫ్ ది కర్స్డ్ ల్యాండ్ అని రాసి ఉంది. ఆయన జీవిత కాలం 1854 నుంచి 1878గా పేర్కొన్నారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది.

## విజయ్ దేవరకొండ, దిల్ రాజు కాంబో

స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి ప్రతిష్టాత్మక క్రియేషన్స్ లో నటిస్తున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ తన కొత్త సినిమాను ప్రకటించారు. 'రాజా వారు రాణి దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ చిత్రమిది. భారీ పాన్ రూపొందనుంది. విజయ్ దేవరకొండకు పుట్టినరోజు సినిమాను ప్రకటించారు. అనౌన్స్ మెంట్ సందర్భంగా పట్టుకుని, వయలెంట్ మోడ్ లో ఉన్నట్లు చూపించారు. నాతోనే..' అనే క్యాప్షన్ రాశారు. రూరల్ యాక్షన్ డ్రామా త్వరలో ఈ సినిమాకు సంబంధించిన కాస్ట్ అండ్ క్రూ



నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర దిల్ రాజు, శిరీష్ నిర్మాతలుగా విజయ్ గారు' సినిమాతో ప్రతిభావంతమైన సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రిలీజ్ చేసిన పోస్టర్ లో విజయ్ కత్తి 'కత్తి నేనే, నెత్తురు నాదే, యుద్ధం నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుంది. వివరాలు తెలియజేయనున్నారు.

## సికిందర్ లో సల్మాన్ ఖాన్ జోడిగా రశ్మిక మందన్న



స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న వరుస అవకాశాలతో పాన్ ఇండియా స్థాయిలో దూసుకెళ్తోంది. పుష్ప 2 సినిమాతో దేశవ్యాప్తంగా రశ్మిక గుర్తింపు తెచ్చుకుంది. ఆమెకు తెలుగుతో పాటు హిందీలో భారీ ఆఫర్స్ దక్కుతున్నాయి. యానిమల్ బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్ గా మారింది రశ్మిక మందన్న. ఆమె తాజాగా మరో బిగ్గెస్ట్ మూవీ దక్కించుకుంది. సల్మాన్ ఖాన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ రూపొందిస్తున్న సికిందర్ సినిమాలో రశ్మిక హీరోయిన్ గా ఎంపికైంది. మేకర్స్ ఈ విషయాన్ని అనౌన్స్ చేశారు. సికిందర్ సినిమాలో సల్మాన్ ఖాన్ జోడిగా నటించేందుకు రశ్మిక మందన్నకు అహ్వానం పలుకుతున్నాం. ఈ జంట ఆన్ స్క్రీన్ మ్యాజిక్ త్వరగా చూడాలని కోరుకుంటున్నాం. వచ్చే ఈద్ పండక్కి తెరపై సల్మాన్, రశ్మిక జంట తెరపైకి వస్తారు. అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సినిమా దక్కడంపై రశ్మిక మంందన్న ఇన్ స్టాగ్రామ్ లో స్పందించింది. నా నెక్ట్ మూవీ అప్డేట్ చెప్పమని ఫ్యాన్స్ తరుచూ అడుగుతుంటారు. సల్మాన్ సరసన సికిందర్ మూవీలో నటించే అవకాశం దక్కడాన్ని గౌరవంగా, గర్వంగా భావిస్తున్నా. అని పోస్ట్ చేసింది.

## 'ప్రతినిధి 2' మంచి పొలిటికల్ థ్రిల్లర్




హీరో నారా రోహిత్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తూ, ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న చిత్రం ప్రతినిధి 2. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్‌లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించారు. సిరి లెల్ల హీరోయిన్ గా నటించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్స్ అందరి దృష్టిని ఆకర్షించి మంచి అంచనాలు నెలకొల్పాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం మే 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. దర్శకుడు మూర్తి దేవగుప్తపు మాట్లాడుతూ.. మా నిర్మాతలు కుమార్ రాజా, ఆంజనేయులు, సురేంద్రనాథ్ గారు ఎక్కడా రాజీపడకుండా హై ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమాని నిర్మించారు. హీరో రోహిత్ గారు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేశారు.



## సత్య అచ్చమైన తెలుగు సినిమా లా ఉంటుంది

తమిళంలో హిట్ కొట్టిన రంగోలి మూవీ తెలుగులో మే 10న సత్య గా విడుదల కాబోతోంది. హమరేష్, ప్రార్థన జంటగా వాలి మోహన్ దాస్ దర్శకత్వంలో వచ్చిన రంగోలి సినిమాని శివం మీడియా పై శివమల్లాల గారు నిర్మాతగా తెలుగులో తీసుకొస్తున్నారు. ఈ సినిమా గురించి ఆయన చెప్పిన విశేషాలు. నేను చెన్నై వెళ్ళినప్పుడు నా స్నేహితుడి ద్వారా సతీష్ గారు పరిచయమయ్యారు. ఆయన తమిళ్ నిర్మాత హీరో హమరేష్ కి తండ్రి. ఆయనతో పెరిగిన స్నేహం కొద్దీ తెలుగులో మీ రివ్యూలు బాగుంటాయి అని ఈ సినిమాని స్పెషల్ స్క్రీనింగ్ వేయించి నాకు చూపించారు. సినిమా చూసిన తర్వాత బాగా కనెక్ట్ అయ్యాను కానీ క్లైమాక్స్ ఎక్కలేదు. దాదాపు 45 నిమిషాల పాటు డైరెక్టర్ తో క్లైమాక్స్ గురించి వాదించాను. సతీష్ గారికి క్లైమాక్స్ బాలేదండి సినిమా అంతా బాగుంది అని చెప్పాను. అది ఇంకా రఫ్ వెర్షన్ మాత్రమే. మళ్లీ రెండు నెలల తర్వాత కాల్ చేసి సినిమా రిలీజ్ కి అక్కడున్న పెద్ద దర్శకులు నిర్మాతలతో మళ్లీ చూపించారు. సినిమా గురించి మాట్లాడమని నన్ను స్టేజ్ పైకి ఆహ్వానించారు. అప్పుడే ఈ సినిమాని తెలుగులో నేను రిలీజ్ చేస్తాను అని అనౌన్స్ చేయడం జరిగింది. అలా ఈ సినిమా నాకు ఒక బేబీ లాగా అయి-పోయింది. ఈ సినిమా డబ్బింగ్ కోసం కాంప్రమైజ్ అవ్వకుండా 12 లక్షలు ఖర్చు పెట్టాం. అచ్చమైన తెలుగు సినిమా లాగా ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. నాకు ఈ డైరెక్టర్ ముందు నుంచి పరిచయం. వాలి డైరెక్ట్ చేసిన ఒక సినిమాకి నేను ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా చేశాను. నవీన్ చంద్ర, అమృత అయ్యర్ యాక్ట్ చేసిన మూవీ మరియు ప్రకాష్ రాజు గారు కూడా అందులో ఒక పార్టనర్. ఒకరోజు రామాయణంలో షూట్ జరుగుతున్నప్పుడు 6 మినిట్స్ సీన్ ని చాలా బాగా హ్యాండిల్ చేసి తీసాడు. అది చూసిన వెంటనే అతనికి 2,000 అడ్వాన్స్ ఇచ్చి నా నెక్స్ట్ సినిమా నీతోనే అని చెప్పినప్పుడు నన్ను ఒకరు నమ్మారు అని అతని కళ్ళల్లో వచ్చిన నీళ్లు. మంచి పనితీరు ఉన్న దర్శకుడు వాలి. తెలుగులో నిహారిక తో ఒక సినిమా తమిళం మలయాళం లో ఒక సినిమా చేస్తున్నాడు. మొత్తం నాలుగు ప్రాజెక్టులు హ్యాండిల్ చేస్తున్నాడు ప్రస్తుతానికి. సినిమా పైన చాలా పాషన్ ఉన్న వ్యక్తి. అదేవిధంగా తను కూడా డబ్బు కోసం కాకుండా శివ మల్లాల అని నాకోసం ఒక ఆయన వెయిట్ చేస్తున్నాడు ఆయన సినిమా చేశాక వేరే చేస్తానని తనకు మంచి ఆఫర్ వచ్చినా వదులుకొని నాకోసం సినిమా చేయడానికి ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాకి హైలెట్ ఫాదర్ అండ్ సన్ రిలేషన్షిప్. గవర్నమెంట్ స్కూల్ లో చదువుకునే స్టూడెంట్ ని తీసుకెళ్లి బావి లాగా ఉండే ప్రైవేట్ స్కూల్లో వేస్తే. ఆ తండ్రికి కొడుక్కి మధ్య జరిగిన సిచువేషన్స్ చాలా బాగుంటాయి.



## కన్నప్ప సెట్‌లో ప్రభాస్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్‌కుమార్ వంటి వారు కన్నప్ప సెట్‌లో అడుగు పెట్టి షూటింగ్‌లను పూర్తి చేశారు. ఇక ఇప్పుడు పాన్ ఇండియ హీరో డార్లింగ్ ప్రభాస్ అధికారికంగా సెట్‌లోకి అడుగుపెట్టారు. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఈ కన్నప్పను మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శివుని భక్తుడైన భక్త కన్నప్ప అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని చూపించబోతున్నారు. "కన్నప్ప"లో ప్రఖ్యాత హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ, యాక్షన్ డైరెక్టర్ కెచా ఖంపక్డీతో సహా ఆకట్టుకునే అద్భుతమైన టీం పని చేస్తోంది. ఆకర్షణీయమైన విజువల్స్, అద్భుతమైన కథ, కథనాలతో ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మే 31న "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ కథానాయకులలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఒకరు. కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, వరుస విజయాలు ఖాతాలో వేసుకుంటూ, ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. త్వరలో విశ్వక్ సేన్, మరో భిన్నమైన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇం



దులో ఆయన "లంకల రత్న" అనే ఒక బలమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమాకి కృష్ణ చైతన్య కథ అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన బ్లాక్ బస్టర్ చిత్రం "ఫలక్‌నుమా దాస్"తో ప్రేక్షకులలో మంచి ఆదరణ సంపాదించాడు. ఇప్పుడు, విశ్వక్ గ్యాంగ్‌స్టర్ డ్రామా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో దమ్మున్న గ్యాంగ్‌స్టర్ లంకల రత్నగా ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, మే 31న ఫలక్ నుమా దాస్ విడుదలైన తేదీనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు.

## థగ్ లైఫ్ నుంచి పవర్ ఫుల్ పాత్రలో శింబు

'విక్రమ్'తో ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించి బిగ్గెస్ట్ బాక్స్ ఆఫీస్ సక్సెస్ అందుకున్న ఉలగనాయకన్ కమల్ హాసన్ మరో క్రేజీ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'థగ్ లైఫ్'తో రాబోతున్నారు. ఈ మాగ్నమ్ ఓపస్ ను మణిరత్నం దర్శకత్వం వహిస్తున్నారు. 1987లో వచ్చిన కమల్ హసన్, మణిరత్నం కల్ట్ ఫిల్మ్ 'నాయకన్' తర్వాత ఈ లెజెండరీ ద్వయం మరోసారి కలిసి పని చేస్తున్నారు. అద్భుతమైన తారాగణం, అగ్రశేణి సాంకేతిక నిపుణులతో థగ్ లైఫ్ హై బడ్జెట్ తో రూపొందుతోంది. ఈ చిత్రంలో హీరో సిలంబరసన్ టిఆర్ (శింబు) కీలక పాత్ర పోషిస్తున్నారు. యాక్షన్ ప్యాక్డ్ టీజర్ షేర్ చేస్తూ శింబుని పరిచయం చేశారు మేకర్స్. టీజర్ లో శింబు కార్ లో దుమ్మురేపుతూ వచ్చి గన్ ని గురిపెట్టడం పవర్ ఫుల్ గా వుంది. కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ బ్యానర్స్ పై ఆర్.మహేంద్రన్ శివ అనంతన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ ఎంటర్ టైనర్ కి ఆస్కార్ విజేత ఏఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



## సిట్ ట్రైలర్ విడుదల

హీరోగా పలు సినిమాలతో పలకరించిన అరవింద్ కృష్ణ మరియు రజత్ రాఘవ ఇప్పుడు సస్పెన్స్ థ్రిల్లర్ సిట్ - స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్)అనే చిత్రంతో రాబోతున్నారు. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్మెంట్స్, వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ, వాసిరెడ్డి సినిమాస్ బ్యానర్స్ పై సంయుక్తంగా ఈ సిట్ సినిమాని నాగిరెడ్డి, తేజ్ పల్లి, గుంటక శ్రీనివాస్ రెడ్డి నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు. విజయ్ భాస్కర్ రెడ్డి దర్శకత్వంలో ఈ సిట్ సినిమా తెరకెక్కుతుంది. సిట్ చిత్రంలో అరవింద్ కృష్ణ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపిస్తుండగా రజత్ రాఘవ్ కీలక పాత్రని పోషిస్తున్నారు. నటాషా దోషి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా రుచిత సాధినేని, అనుక్ రాథోడ్, కౌశిక్ మేకల.. పలువురు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సిట్ చిత్ర ట్రైలర్ ని యువ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ విడుదల చేశారు.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO. 185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR: NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.